News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :81 | ఖమ్మం | గురువారం, మే 8, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad









# 9 టార్గెట్లు.. ఫినిష్!

## ఆపరేషన్ సిందూర్ విజయవంతం

### ఉగ్ర స్థావరాలు ధ్వంసం

- పహల్గామ్ దాడికి బదులుగా 'ఆపరేషన్ సింధూర్'
- పీఓకే, పాక్ పంజాబ్‌లో ఉగ్ర స్థావరాలు ధ్వంసం
- జైషే, లష్కరేకు చెందిన 80 మంది ఉగ్రవాదుల మృతి
- మసూద్ అజార్ కుటుంబసభ్యులు 10 మంది హతం
- స్కాల్ప్, హామర్ క్షిపణులతో నిర్దిష్ట లక్ష్యాలపై దాడులు

### భారత్ లక్ష్యం పాకిస్థాన్ కాదు.. ఉగ్రవాదులు మాత్రమే

- 'ఆపరేషన్ సిందూర్'తో పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామన్న రాజ్‌నాథ్ సింగ్
- రాత్రికి రాత్రే మన సైనికులు ఉగ్రవాద శిబిరాలపై సాహసోపేత దాడులు
- పహల్గామ్ దాడి సూత్రధారులనే లక్ష్యంగా చేసుకుని మట్టుబెట్టామని వెల్లడి

### భారత్‌కు యుద్ధం చేసే ఆలోచన లేదు.. కానీ పాక్ రెచ్చగొడితే తొక్కిపడేస్తాం

- ఉద్రిక్తతలు పెంచే ఉద్దేశం లేదని స్పష్టం చేసిన అజిత్ దోవల్
- పాకిస్థాన్ చర్యలను తిప్పికొట్టేందుకు భారత్ సిద్ధమని స్పష్టీకరణ
- అమెరికా, బ్రిటన్, సౌదీ అరేబియా, జపాన్ సహా పలు దేశాల ప్రతినిధులతో మాట్లాడిన దోవల్

# కేంద్ర జల సంఘం ఛైర్మన్‌తో ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ

- మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ, ఎన్‌డీఎస్‌ఏ నివేదికపై చర్చ
- కృష్ణాపై టెలిమెట్రీల ఏర్పాటుకు నిధులు కేటాయించినట్లు వెల్లడి
- పాలమూరుకు 45, సమ్మక్క-సారక్కకు 44 టీఎంసీల కేటాయింపునకు విజ్ఞప్తి
- పోలవరం బ్యాక్ వాటర్ నష్ట నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్



తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు ముఖ్యమైన జల వివాదాలు, ప్రాజెక్టుల పురోగతి, నీటి కేటాయింపులపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా పలు ప్రతిపాదనలను ఆయన కేంద్రం ముందుంచారు. మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ అంశం ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చింది. బ్యారేజీ మరమ్మతులు, భవిష్యత్తు కార్యాచరణపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలసంఘం ఛైర్మన్‌కు వివరించారు. జాతీయ డ్యామ్

వివరాలు 2లో..

# రాష్ట్రంలో భద్రత కట్టుదిట్టం చేయండి.. నిత్యవసరాల కొరత లేకుండా చూడండి




హైదరాబాద్: భారత్ పాక్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగిన నేపథ్యంలో రాష్ట్రంలో భద్రత కట్టుదిట్టం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆపరేషన్ సిందూర్, సివిల్ మాక్ డ్రిల్ పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కమాండ్ కంట్రోల్ సెంటర్?లో బుధవారం (మే 7) అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు కీలక సూచనలు చేశారు.రాష్ట్రంలో భద్రత కట్టుదిట్టం చేయాలని.. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకూడదని.. రాష్ట్రంలోని ఎయిర్ పోర్టులు, విదేశీ రాయబార కార్యాలయాలు,

వివరాలు 2లో..

# ఉగ్రవాదులను అంతం చేయాల్సిందే... ఉగ్రవాద శిబిరాలపై దాడులు అనివార్యం

- దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం ముఖ్యమైన కర్తవ్యమన్న జగన్
- ఉగ్ర చర్యలను మన రక్షణ దళాలు తిప్పికొట్టాయని వ్యాఖ్య
- ఆపరేషన్ సిందూర్ అనివార్యమైన చర్య అన్న వైసీపీ అధినేత

వివరాలు 2లో..



# పెండింగ్‌లో ఉన్న జీతాలు విడుదల.. సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన ఫీల్డ్ అసిస్టెంట్లు..

- ఏపీ తరహాలో అందరినీ ఒకే కేటగిరిగా పరిగణించాలని రిక్వెస్ట్
- త్వరలోనే ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహిస్తామన్న మంత్రి



ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్‌అసిస్టె ంట్లు, సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న జీతాలకు రూ. 62 కోట్లను ప్రభుత్వం విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ.. ఫీల్డ్‌అసిస్టెంట్లు బుధవారం (మే 7) హైదరాబాద్‌లో మంత్రి సీతక్కను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

వివరాలు 2లో..

# యుద్ధం వచ్చినా మేం సిద్ధమే

- హైదరాబాద్‌లో 'ఆపరేషన్ అభ్యాస్'
- 12 శాఖల ఆధ్వర్యంలో ఐదు చోట్ల మాక్‌డ్రిల్
- స్వచ్ఛందంగా పాల్గొన్న పౌరులు



ప్రజలంతా తమ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఒక్కసారిగా సైరన్ మోగింది. అంతే ఇళ్లలో దీపాలు ఆర్పేశారు. భారీ భవనాల్లో ఉన్నవారంతా సెల్లార్లలోకి పరుగులు తీశారు. యువతీ, యువకులంతా కలిసి వృద్ధులను, పిల్లలను సురక్షిత ప్రాంతాలకు చేర్చారు.

వివరాలు 2లో..



# ఆయనకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

- సత్యవేడులో టీడీపీ కార్యకర్తలతో మంత్రి లోకేశ్ సమన్వయ భేటీ
- సీఎం చంద్రబాబుకు మద్దతుగా నిలవాలని శ్రేణులకు ఉద్బోధ
- దేశ శత్రువులపై ప్రధాని మోదీ చర్యలకు పూర్తి మద్దతు ప్రకటన
- 10 నెలల్లోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు
- కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత, ఐక్యతకు పిలుపు

రాష్ట్ర భవిష్యత్తు, మన పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం 75 ఏళ్ల వయసులోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని, ఆయనకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లా సత్యవేడులోని స్థానిక సంత ప్రాంగణంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో

వివరాలు 2లో..

# కర్రెగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్... 22 మంది మావోలు మృతి



- తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టల్లో ఎదురుకాల్పులు
- ఇప్పటివరకు 22 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు నిర్ధారణ
- ఘటనా స్థలంలో కొనసాగుతున్న కాల్పులు, మృతుల సంఖ్య పెరిగే అవకాశం

వివరాలు 2లో..

# ఆపరేషన్ సిందూర్ విజయవంతం

దిల్లీ: పహల్గాం ఉగ్రదాడి తో భారత్, పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. మంగళవారం అర్ధరాత్రి దాటాక గంటలకు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేపట్టింది. భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా ఈ దాడిని నిర్వహించాయి. మిస్సైళ్లతో లక్ష్యాలపై విరుచుకుపడ్డాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని ఉగ్ర మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశాయి. భారత్‌పై సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది స్థావరాలపై ఆర్మీ దాడులు చేపట్టింది. పూర్తి కచ్చితత్వంతో దాడులు చేసినట్లు పేర్కొంది. ఉద్రిక్త పరిస్థితులకు తావులేకుండా.. పాక్ సైనిక సదుపాయాలపై ఎక్కడా దాడులు చేపట్టలేదని భారత ప్రభుత్వం పేర్కొంది. దేశ వ్యాప్తంగా బుధవారం కేంద్ర ప్రభుత్వం మాక్ డ్రిల్స్ నిర్వహించనున్న వేళ ఈ దాడులు చేయడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆపరేషన్ సిందూర్‌పై పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం 'భారత్ మాతా కీ జై' పేరుతో పలువురు కేంద్ర మంత్రులు, ప్రముఖులు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు.

పహల్గాం దాడికి బాధ్యులను జవాబుదారీగా ఉంచేందుకు కట్టుబడి ఉన్నామని భారత్ వెల్లడించింది. దాడులకు సంబంధించి పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని రక్షణశాఖ ప్రకటించింది. భారత ప్రభుత్వం ప్రకటన అనంతరం ఇండియన్ ఆర్మీ స్పందించింది. 'న్యాయం జరిగింది' అని ఎక్స్‌లో పోస్టు చేసింది. మెరుపు దాడులకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే దాడులు చేపట్టిన ప్రాంతాలకు సంబంధించిన వివరాలను భారత్ సైన్యం ఇంకా వెల్లడించలేదు. మరోవైపు భారత్‌లోని శ్రీనగర్, జమ్ము, అమృత్‌సర్, ధర్మశాల, లేహ్ విమానాశ్రయాలను భారత్ మూసివేసినట్లు సమాచారం. మరోవైపు సరిహద్దులోని పూంఛ్, రాజౌరి సెక్టార్లలో పాక్ సైన్యం కాల్పులు ప్రారంభించింది. దీంతో భారత్ సైతం గట్టిగా తిప్పికొడుతోంది. ఎల్‌వోసీ వెంట ఇరు దేశాల సైనికుల కాల్పులతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దాడులు జరిగిన ప్రాంతాల్లో మురిడ్కే టెర్రరిస్టు గ్రూప్ లష్కరే తొయిబాకు హెడ్ క్వార్టర్స్‌గా ఉంది. ఇక పంజాబ్ ప్రావిన్స్‌లోని బహవల్పూర్‌లో మసూద్ అజార్ నేతృత్వంలోని జైష్ -ఎ- మహ్మద్ స్థావరం ఉంది.

**బట్టబయలైన పాక్ ఉగ్ర నెట్‌వర్క్: కీలక కేంద్రాలివే!**

భారత్ లక్ష్యంగా కార్యకలాపాలు సాగిస్తున్న పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నిర్మూలించేందుకు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాక్ ప్రేరేపిత ఉగ్రసంస్థల గుట్టురట్టయింది. పాకిస్థాన్ సైన్యం, దాని నిఘా సంస్థ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) ప్రత్యక్ష మద్దతుతో నడుస్తున్న అనేక ఉగ్రవాద శిక్షణా కేంద్రాలు, స్థావరాల వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కథనం పాకిస్థాన్ భూభాగం, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓజేకే)లో విస్తరించిన ఈ ఉగ్రవాద నెట్‌వర్క్ స్వరూపాన్ని వివరిస్తుంది.

పాకిస్థాన్ సైన్యం, ఐఎస్ఐలు లష్కరే తోయిబా (ఎల్ఈటీ), జైషే మహ్మద్ (జేఈఎం), హిజ్బుల్ ముజాహిదీన్ (హెచ్ఎం) వంటి పలు భారత వ్యతిరేక ఉగ్రవాద సంస్థలకు రహస్యంగా మద్దతు ఇస్తున్నాయని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ సంస్థలకు ఆర్థిక, రవాణా, సైద్ధాంతిక, సైనిక సహకారాన్ని పాక్ సైన్యం క్రమపద్ధతిలో అందిస్తోంది, ఇందులో భాగంగా ప్రత్యక్ష పోరాట శిక్షణ కూడా ఇస్తున్నట్లు సమాచారం.

ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) ఆంక్షల నేపథ్యంలో, పాకిస్థాన్ సైన్యం జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద స్వరూపాన్ని మార్చే ప్రయత్నం చేసింది. ఎల్ఈటీ, జేఈఎం వంటి నిషేధిత ఉగ్రవాద సంస్థలకు 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్), 'పీపుల్స్ యాంటీ-ఫాసిస్ట్ ఫ్రంట్' (పీఏఎఫ్ఎఫ్), 'కశ్మీర్ టైగర్' వంటి కొత్త పేర్లను పెట్టింది. ప్రపంచ ఉగ్రవాద నిఘా సంస్థల ఆగ్రహాన్ని తప్పించుకోవడానికి, ఉగ్రవాదాన్ని స్థానికంగా జరుగుతున్న ప్రతిఘటనగా చిత్రీకరించడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పాకిస్థానీ సైనిక అధికారులు తరచూ ఈ ఉగ్రవాద సంస్థల శిక్షణా శిబిరాలను సందర్శిస్తూ, శిక్షణా కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

ఎల్ఈటీ, జేఈఎం వంటి ఉగ్రవాద బృందాలకు పాకిస్థాన్, పీఓజేకేలలో తమ కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రభుత్వ సౌకర్యాలలో రహస్యంగా మౌలిక సదుపాయాలు కల్పించారు. అనేక శిక్షణా శిబిరాలు (మర్కజ్‌లు), నిర్లిప్త దళాలు ( డిటాచ్ మెంట్స్), లాంచ్ ప్యాడ్స్... ప్రస్తుతం సైనిక సౌకర్యాలు, కంటోన్మెంట్‌లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సమీపంలో నడుస్తున్నాయి. ఉదాహరణకు, సర్జల్ - తెహ్రా కలాన్ (జేఈఎం), మెహమూనా జోయా - సియాల్‌కోట్ (హెచ్ఎం) వంటి డిటాచ్ మెంట్స్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రాంగణంలో పనిచేస్తూ, ఉగ్రవాద కార్యకలాపాలకు అవసరమైన ముసుగును అందిస్తున్నాయి.

ఉగ్రవాద బృందాలకు సాంకేతిక నిఘాను తప్పించుకోవడానికి లాంగ్ రేంజ్ /అల్ట్రా సెట్‌లు, డిజిటల్ మొబైల్ రేడియో వంటి సైనిక శ్రేణి కమ్యూనికేషన్ పరికరాలను అందించారు. పాకిస్థాన్ సైన్యం, సరిహద్దు వెంబడి, నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంబడి పాక్-టీఎస్పీ సిగ్నల్‌ను బలోపేతం చేస్తూ, చొరబడిన ఉగ్రవాదులకు సహాయం చేస్తోంది. సర్జల్ - తెహ్రా కలాన్‌లోని నిర్లిప్త దళం, చొరబడిన ఉగ్రవాదులతో ప్రణాళిక, సమన్వయం కోసం హై-ఫ్రీక్వెన్సీ కమ్యూనికేషన్ సెటప్‌ను కలిగి ఉంది.డిటాచ్ మెంట్స్, లాంచ్ ప్యాడ్స్ ఆయుధ శిక్షణ కార్యకలాపాలు, మతపరమైన బోధనలకు విస్తృతంగా ఉపయోగించబడుతుండగా, నిధులు సమకూర్చడం, ప్రచారం, విస్తరణ వంటి ఇతర సహాయక కార్యకలాపాలు మురిడ్కేలోని మర్కజ్ తైబా (ఎల్ఈటీ), బహవల్పూర్‌లోని మర్కజ్ సుభాన్ అల్లా (జేఈఎం) వంటి దేశంలోని సురక్షిత ప్రాంతాల్లో ఉన్న పెద్ద సౌకర్యాలలో పాకిస్థానీ యంత్రాంగం మద్దతుతో జరుగుతున్నాయి. ఈ మర్కజ్‌లు ఉగ్రవాద సంస్థల ప్రధాన కమాండర్లకు నివాసాలుగా మాత్రమే కాకుండా, తీవ్రవాద బోధనలకు, నిఘా, ఆయుధాల వినియోగం వంటి వివిధ శిక్షణా కోర్సులకు కేంద్రాలుగా కూడా పనిచేస్తున్నాయి. అదేవిధంగా, మర్కజ్ అబ్బాస్ కోట్లీ (జేఈఎం), మర్కజ్ అహ్లే హదీస్, బర్నాలా (ఎల్ఈటీ) వంటి శిబిరాలు మతపరమైన బోధనలకు, కొత్తవారిని చేర్చుకోవడానికి, చొరబాట్లతో సహా ఉగ్రవాద కార్యకలాపాలను ప్లాన్ చేయడానికి స్థావరాలుగా విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయి. ఉగ్రవాద సంస్థలకు రవాణా, ఆర్థిక సహాయం మరియు కార్యాచరణ స్థావరాలను అందించడంతో పాటు, పాకిస్థాన్ సైన్యం ఉగ్రవాదుల శిక్షణను వ్యూహాత్మకంగా సులభతరం చేస్తోంది.

## కర్రెగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్... 22 మంది మావోలు మృతి

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన కర్రెగు ట్టల్లో ఈ ఉదయం భద్రతా బలగాలు మరియు మావో యిస్టుల మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటుచేసుకు న్నాయి. ఈ ఘటనలో ఇప్పటివరకు 22 మంది మావోయి స్టులు మరణించినట్లు అధికార వర్గాలు ప్రాథమికంగా వెల్లడించాయి. ప్రస్తుతం ఘటనా స్థలంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని సమాచారం.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల సమీపంలోని అటవీ ప్రాంతమైన కర్రెగుట్టలను లక్ష్యంగా చేసుకుని భద్రతా బలగాలు ఈ భారీ ఆపరేషన్‌ను చేపట్టాయి. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ), కోబ్రా, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్టీఎఫ్), బస్తర్ ఫైటర్స్, ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్ (సీఏఎఫ్) కు చెందిన బలగాలు సంయుక్తంగా ఈ కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి. ఈ కీలక ఆపరేషన్‌ను అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడీజీ) వివేకానంద సిన్హా స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిసింది.సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ) రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి. సుందరరాజ్ లు ఎప్పటికప్పుడు ఆపరేషన్ పురోగతిని సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలోని బలగాలకు దిశానిర్దేశం చేస్తున్నారు. అటవీ ప్రాంతంలో ఇంకా మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో బలగాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. ఎదురుకాల్పులు కొనసాగుతున్న నేపథ్యంలో, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనతో సరిహద్దు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

## పెండింగ్‌లో ఉన్న జీతాలు విడుదల.. సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన ఫీల్డ్ అసిస్టెంట్లు..

- మొదటి పేజి తరువాయి

ఈ మేరకు సీఎం దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లి జీతాలు విడుదల చేయించిన సీతక్కను సన్మానించారు. ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న వారిని వివిధ కేటగిరీలుగా విభజించడం వల్ల తమ నష్టపోతున్నామని.. అందరినీ ఒకే కేటగిరిగా పరిగణించి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని మంత్రిని కోరారు. ఏపీలో అనుసరిస్తున్నట్లుగా తెలంగాణలో కూడా అందరినీ ఒకే కేటగిరిగా పరిగణించాలన్నారు. అలాగే జీతాల్లో కోత విధించేందుకు తెచ్చిన 4779 సర్క్యులర్?ను రద్దు చేయాలని కోరారు. ఈ మేరకు తక్షణం స్పందించిన మంత్రి సీతక్క.. సంబంధిత అధికారులకు ఏపీ విధానాన్ని అధ్యయనం చేసి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జీతాల్లో ఎలాంటి కోతలు లేకుండా.. వారితో చేయించుకున్న పనికి వేతనం దక్కేలా చర్యలు తీసుకోవాలన్నారు. బడ్జెట్ తో సంబంధం లేని పాలనపరమైన సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది సంఘాలు ప్రతినిధులతో త్వరలో సమావేశ నిర్వహిస్తామని సీతక్క హామీ ఇచ్చారు.

## రాష్ట్రంలో భద్రత కట్టుదిట్టం చేయండి.. నిత్యవసరాల కొరత లేకుండా చూడండి

- మొదటి పేజి తరువాయి

కేంద్ర రక్షణరంగ సంస్థల వద్ద భద్రతను పెంచాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. విదేశీ పర్యాటకులకు రక్షణ కల్పించాలన్నారు. అత్యవసర పరిస్థితి వస్తే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిత్యవసరాల సమకూర్పుపై ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. తాము 24/7 అందుబాటులో ఉంటామని.. అధికారులు ఎప్పటికప్పుడు రిపోర్టులు పంపించాలని ఆదేశించారు. హైదరాబాద్ సహా రాష్ట్రమంతటా నిఘా వ్యవస్థ పటిష్టం చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ఇంటలిజెన్స్ వర్గాలతో రాష్ట్ర నిఘా వర్గాలు సమన్వయం చేసుకోవాలని సూచించారు.

## భారత్ లక్ష్యం పాకిస్థాన్ కాదు.. ఉగ్రవాదులు మాత్రమే

భారత సైనికులు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. మన సైనికులు రాత్రికి రాత్రే అద్భుత పరాక్రమం ప్రదర్శించి, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి చరిత్ర సృష్టించారని కొనియాడారు. సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్ఓ) చేపట్టిన పలు ప్రాజెక్టులను ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "మన సైనికులు రాత్రికి రాత్రే అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ఉగ్రవాద శిబిరాలపై అత్యంత సాహసోపేతమైన దాడులు చేసి తమ సత్తా చాటారు. ఈ ఆపరేషన్‌లో సాధారణ పౌరులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, కేవలం ఉగ్ర శిబిరాలనే లక్ష్యంగా చేసుకున్నారు" అని వివరించారు. పహల్గామ్‌లో అమాయక పౌరుల మరణానికి కారణమైన ఉగ్రవాదులనే మట్టుబెట్టామని ఆయన తెలిపారు. దేశ భద్రతకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌కు పూర్తి స్వేచ్ఛనిచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. భారత్ లక్ష్యం పాకిస్థాన్ కాదని, కేవలం ఉగ్రవాదులు మాత్రమేనని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. "ధైర్యసాహసాలు ప్రదర్శించిన మన సైనికులకు నా ధన్యవాదాలు. సరిహద్దు రాష్ట్రాల విషయంలో పూర్తి అప్రమత్తతతో వ్యవహరిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో, భారత సైన్యం ప్రతీకార చర్యలు చేపట్టింది.

సీమాంతర ఉగ్రదాడులకు కుట్రపన్నినట్లు భావిస్తున్న మొత్తం తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై సైన్యం పూర్తి కచ్చితత్వంతో దాడులు నిర్వహించినట్లు భారత ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడుల్లో పాకిస్థాన్ సైనిక సదుపాయాలపై ఎలాంటి దాడి జరగలేదని, తద్వారా ఉద్రిక్తతలు మరింత పెరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## ఉగ్రవాదులను అంతం చేయాల్సిందే... ఉగ్రవాద శిబిరాలపై దాడులు అనివార్యం

దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు, ఉగ్రవాదుల దాడుల నుంచి పౌరులను రక్షించేందుకు చేపట్టే చర్యల్లో భాగంగా 'ఆపరేషన్ సిందూర్' వంటివి అనివార్యమని వైఎస్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గాల పరిశీలకులు, రీజినల్ కోఆర్డినేటర్లతో సమావేశమయ్యారు. ఈ భేటీకి ముందు కొందరు ముఖ్య నేతలతో ఆయన 'ఆపరేషన్ సిందూర్' గురించి ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... ఉగ్రవాద స్థావరాలు, వారి శిక్షణ శిబిరాలపై దాడులు చేయడం అనేది దేశ రక్షణలో కీలకమైన భాగమని అభిప్రాయపడ్డారు. "దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి తన పౌరులను రక్షించుకోడం అన్నది దేశానికి అత్యంత ముఖ్యమైన కర్తవ్యం" అని ఆయన స్పష్టం చేశారు. కశ్మీర్‌లోని పహల్గామ్ లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని జగన్ తీవ్రంగా ఖండించారు. ఇది మానవత్వంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. ఇటువంటి క్రూరమైన ఉగ్ర చర్యలను భారత రక్షణ దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయని ప్రశంసించారు. "అలాంటి ఉగ్ర చర్యలపై భారత రక్షణ దళాలు గట్టిగా స్పందించాయి. ఆపరేషన్ సిందూర్ అనివార్యమైన చర్య. భారత రక్షణ బలగాలకు యావత్‌దేశం అండగా నిలుస్తుంది" అని జగన్ తెలిపారు.

## భారత్‌కు యుద్ధం చేసే ఆలోచన లేదు.. కానీ పాక్ రెచ్చగొడితే తొక్కిపడేస్తాం

న్యూఢిల్లీ: పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్?కు భారత్ రివేంజ్ తీర్చుకుంది. 26 మంది అమాయక ప్రజల ప్రాణాలను పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదులపై విరుచుకుపడింది. 2025, మే 6 మంగళవారం అర్ధరాత్రి తర్వాత 1.44 గంటలకు పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే)తో పాటు పాక్‌లోని 9 టెర్రరిస్ట్ స్థావరాలపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ మెరుపు దాడులు చేసింది. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మిస్సైళ్లు, బాంబుల వర్షం కురిపించింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ చేపట్టిన ఈ కౌంటర్ ఎటాక్?లో లష్కరే తోయిబా, జైషీ మహ్మద్, హిజ్బుల్ ముజాహిద్దీన్ ఉగ్రవాద సంస్థలకు చెందిన దాదాపు 90 మంది టెర్రరిస్టులు హతమయ్యారు. ఈ క్రమంలో ఆపరేషన్ సిందూర్ గురించి వివిధ దేశాలకు చెందిన భద్రతా సలహాదారులతో భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ చర్చించారు. ఈ మేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, యూకే ఎన్ఎస్ఏ జోనాథన్ పావెల్, సౌదీ ఎన్ఎస్ఏ ముసైద్ అల్ ఐబాన్, యూఏఈ ఎన్ఎస్ఏ షేక్ తహ్నూన్, యూఏఈ ఎన్ఎస్సీ సెక్రటరీ జనరల్ అలీ అల్ షమ్సీ, జపాన్ ఎన్ఎస్ఏ మసటకా ఒకానో, సీపీసీ సెంట్రల్ కమిటీ పొలిటికల్ బ్యూరో సభ్యుడు,

పీఆర్సీ విదేశాంగ మంత్రి వాంగ్ యి, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ బోన్ యొక్క దౌత్య సలహాదారు, రష్యన్ ఎన్ఎస్ఏ సెర్గీ షోయిగుతో బుధవారం (మే 7) అజిత్ దోవల్ ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి వారికి వివరించారు. ఆపరేషన్ సిందూర్?లో భాగంగా తీసుకున్న చర్యలు, దాని అమలు విధానం గురించి వాళ్లకు చెప్పారు. పహల్గాంలో ఉగ్రదాడికి కౌంటర్ ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెంచే ఆలోచన భారత్?కు లేదని చెప్పిన అజిత్ దోవల్.. పాక్ రెచ్చగొడితే మాత్రం దానికి ధీటుగా తప్పకుండా బదులిస్తామని ప్రపంచదేశాలకు అజిత్ దోవల్ స్పష్టం చేశారు. భవిష్యత్ లోనూ మా మిత్ర దేశాలతో సమాచారం పంచుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## కేంద్ర జల సంఘం ఛైర్మన్‌తో ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ

- మొదటి పేజి తరువాయి

భద్రతా అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) ఇచ్చిన నివేదికలో మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం, డిజైన్‌లో స్పష్టమైన లోపాలున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌లో ఒక ప్రాంతంలో నిర్మిస్తామని ప్రతిపాదించి, ఆచరణలో మరోచోట నిర్మాణం చేపట్టారని మంత్రి తెలిపారు. ఎన్‌డీఎస్ఏ సూచనల మేరకు సీడబ్ల్యూసీలో సమగ్రంగా చర్చించి తదుపరి నిర్ణయాలు తీసుకోవాలని, ఈ అంశంపై ప్రస్తుతం అధ్యయనం జరుగుతోందని ఆయన వెల్లడించారు. ప్రజాధనం ఏమాత్రం వృథా కాకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

కృష్ణా నదిపై టెలిమెట్రీల ఏర్పాటుకు సంబంధించి అవసరమైన నిధులను ఇప్పటికే కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కి అందజేసినట్లు మంత్రి ఈ సందర్భంగా కేంద్ర జలసంఘం ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తొలి విడతకు 45 టీఎంసీల నీటిని, అలాగే సమ్మక్క-సారక్క బ్యారేజీకి 44 టీఎంసీల నీటిని కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా తెలంగాణ భూభాగంలో ఎదురయ్యే ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా నష్ట నివారణ చర్యలు చేపట్టాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

## యుద్ధం వచ్చినా మేం సిద్ధమే

- మొదటి పేజి తరువాయి

ఇదంతా... పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో పౌర సన్నద్ధతపై బుధవారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఆపరేషన్ అభ్యాస్'లో భాగంగా జరిగింది. వైమానిక దాడుల అనంతరం ఏర్పడే ప్రతికూల పరిస్థితులు, పౌరుల స్పందన, సురక్షిత ప్రదేశాల గుర్తింపు తదితరాలపై సికింద్రాబాద్, నానల్‌నగర్(మెహిదీపట్నం), మల్లాపూర్, చంపాపేట, కాచిగూడ రైల్వేస్టేషన్‌లలో నిర్వహించిన సివిల్ డిఫెన్స్ మాక్‌డ్రిల్ విజయవంతమైంది. జీహెచ్ఎంసీ పరిధిలోని కూడళ్లు, అనేక ప్రాంతాల్లో అధికారులు రెండు నిమిషాలపాటు సైరన్ మోగించారు. యుద్ధ సమయంలో పౌరులు పాటించాల్సిన నియమాలను ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది ప్రజలకు వివరించారు. ఎత్తైన భవనాలు లక్ష్యంగా దాడులు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలను డమ్మీ బాంబులను ఉపయోగించి సూచించారు. సంఘ విద్రోహ శక్తులు ఎత్తైన భవనాల్లోకి చొరబడి కాల్పులు చేసినప్పుడు... అక్కడ ఉన్నవారిని సురక్షితంగా బయటకు తీసుకొస్తున్న దృశ్యాలను ప్రదర్శించారు. మొత్తం 12 శాఖల సమన్వయంతో నిర్వహించిన ఈ కసరత్తును కమాండ్ కంట్రోల్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.

**మారేడ్‌పల్లిలోని ఓ భవనంలో...**

సికింద్రాబాద్... కంటోన్మెంట్ మారేడ్‌పల్లిలోని జీహెచ్ఎంసీ మైదానం పరిసరాల్లో ఉదయం దాడి జరిగితే సురక్షిత ప్రాంతాలను వెతుక్కోవడం, రాత్రి జరిగితే దీపాలు, విద్యుత్ ఉపకరణాలను ఆర్పేయడం, కిటికీలు, తలుపులు మూసేయడం వంటి వాటిపై శిక్షణ ఇచ్చారు. ఇందులో 200 మందికిపైగా ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

నానల్‌నగర్‌లోని... అవలాన్ అపార్ట్‌మెంట్ వద్ద భద్రతా సిబ్బంది అందుబాటులో లేని సమయంలో పౌరులే ఒకరికొకరు ఎలా సాయం చేసుకోవాలో ప్రత్యక్షంగా వివరించారు.

మల్లాపూర్‌లోని... మైఫ్లవర్ గ్రాండ్ అపార్ట్‌మెంట్ పరిసరాల్లో ఉగ్రమూకలు దాక్కోవడం, విచక్షణా రహితంగా బాంబులను విసరడం, ప్రజలంతా భయంతో పరుగులు తీయడం, ఉగ్రమూకలను సైనికులు మట్టుబెట్టడం వంటి సన్నివేశాలను డ్రోన్ కెమెరాతో చిత్రీకరించారు. చంపాపేట ట్విన్ టవర్స్‌లో... సైరన్ మోగగానే అపార్ట్‌మెంట్ వాసులు సెల్లార్‌లోకి వెళ్లిపోయారు. కాచిగూడ రైల్వేస్టేషన్ ప్రాంతమంతా... బాంబుల మోతలు, క్షతగాత్రుల హాహాకారాలతో మార్మోగింది. రైల్వే రక్షక దళం, పోలీసులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధులు సంయుక్తంగా చేపట్టిన కార్యక్రమంలో పౌరులను రక్షించే విధానాన్ని, గాయపడిన వారిని తరలించే తీరును కళ్లకు కట్టినట్లు చూపించారు.

## ఆయనకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

- మొదటి పేజి తరువాయి

లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**మోదీ వెంటే మనమంతా!**

ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, దేశ శత్రువులపై పోరాటంలో ప్రధాని నరేంద్ర మోదీ తీసుకునే ప్రతి నిర్ణయానికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. "పహల్గామ్ లో ఉగ్రవాదులు అమాయకులను పొట్టనపెట్టుకున్నారు. మోదీ గారు తీసుకునే ఏ నిర్ణయానికైనా మేం అండగా ఉంటాం. వంద పాకిస్థాన్‌లు వచ్చినా మన దగ్గర ప్రధాని నరేంద్ర మోదీ అనే మిసైల్ ఉంది. భారతీయులను చంపిన వారిని వదిలిపెట్టకూడదనే లక్ష్యంతో పాకిస్థాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పారు" అని అన్నారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం పోరాడుతున్న సైనికులను ఆయన ప్రశంసించారు.

**వారే నాకు స్ఫూర్తి**

నియోజకవర్గ పర్యటనల్లో తొలుత కార్యకర్తలతోనే సమావేశమవుతానన్న మాటకు కట్టుబడి ఉన్నానని లోకేశ్ తెలిపారు. కార్యకర్తలు లేనిదే తెలుగుదేశం పార్టీ లేదని, వారి త్యాగాలే పార్టీకి స్ఫూర్తి అని అన్నారు. వైసీపీ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ పత్రాలు చించేస్తుంటే వీరోచితంగా పోరాడిన అంజిరెడ్డి తాత, బూత్‌లో రిగ్గింగ్ అడ్డుకునేందుకు రక్తం చిందించిన మంజులారెడ్డి, మెడపై కత్తి పెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించిన తోట చంద్రయ్య తనకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందని, మహానాడు నాటికి కమిటీల ఏర్పాటు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

**ఏదైనా ఉంటే కూర్చుని మాట్లాడుకుందాం**

పార్టీలో సంస్కరణల కోసం కృషి చేస్తున్నానని, ఏ సమస్య అయినా అందరం కలిసి కూర్చొని సామరస్యంగా పరిష్కరించుకుందామని లోకేశ్ సూచించారు. "2019 నుంచి 2024 వరకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. చంద్రబాబు గారిని, నన్ను అనేక ఇబ్బందులు పెట్టారు. ఇప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నాం. నియోజకవర్గంలో ప్రత్యేక సమస్యలు ఉన్నందున ఇద్దరు పరిశీలకులను నియమించాం. ఇక్కడ జరిగే ప్రతి విషయం చంద్రబాబు గారికి తెలుసు. ఆయన కూడా కార్యకర్తలకే అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు" అని తెలిపారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమిగా ఏర్పడ్డామని, ప్రధాని మోదీ రాష్ట్రానికి సంబంధించిన అన్ని విజ్ఞప్తులను నెరవేరుస్తున్నారని లోకేష్ అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ జరగనివ్వలేదని, అమరావతి నిర్మాణానికి ప్రధాని మద్దతు పలికారని గుర్తుచేశారు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని ప్రస్తావించారు. అంతిమంగా, మన కోసం, మన పిల్లల భవిష్యత్ కోసం చంద్రబాబు పడుతున్న తపనకు మనమంతా అండగా నిలవాలని మరోసారి ఉద్బోధించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జోన్ ఇన్‌ఛార్జి దీపక్ రెడ్డి, టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు జి.నరసింహ యాదవ్, పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు, బాబు, నియోజకవర్గ కోఆర్డినేటర్ డా.శ్రీపతిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సుగవాసి పాలకొండ్రాయుడు మృతి రాష్ట్రానికి పార్టీకి తీరని లోటు




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 07 :** పాలకొండ్రాయుడు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన రాష్ట్ర టిడిపి అధ్యక్షులు శ్రీనివాస రావు, జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు మృతిచెందడం పార్టీకి తీరని లోటని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు శ్రీనివాసరావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు పేర్కొన్నారు.

బుధవారం రాయచోటి పట్టణంలోని దివంగత మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు భౌతిక కాయానికి మంత్రులు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.సుగవాసి పాలకొండ్రాయుడు మృతి చెందడంతో రాష్ట్రం ఒక గొప్ప నాయకున్ని కోల్పోయిందన్నారు. వారి మరణం రాష్ట్రానికి టిడిపికి తీరని లోటని సుగువాసి పాలకొండ్రాయుడు గత నాలుగు శతాబ్దాలుగా తన రాజకీయ జీవితం ప్రజలకు అంకితం చేసి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ఒక గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన మరణం చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ.సుగవాసి పాలకొండ్రాయుడు ఎంపీగా ఎమ్మెల్యేగా పార్టీకి అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఆయన మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నానన్నారు. భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు పాలకొండ్రాయుడు భౌతిక కాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించడం జరిగిందన్నారు.

అనంతరం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.సుగవాసి పాలకొండ్రాయుడు మరణం రాష్ట్రానికే కాదు టిడిపికి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నానన్నారు. సుగువాసి పాలకొండ్రాయుడు గతంలో బీసీల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేయడం జరిగిందన్నారు. ఆయన మరణించినప్పటికీ ఎల్లవేళలా మా గుండెల్లో ఉంటారన్నారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా టిడిపి పార్టీ సహాయ సహకారాలు ఉంటాయన్నారు.

ఈ కార్యక్రమంలో పుంగనూరు టిడిపి ఇన్చార్జి చల్లా బాబు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 332వ సజీవ జీవ సమాధి ఆరాధన మహోత్సవములలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 07 :** అగ్రహారం వీధి, చెంగళరావుపేట లో శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 332వ సజీవ జీవ సమాధి ఆరాధన మహోత్సవములు సందర్భంగా దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో స్వామివారి దర్శించుకున్నాననీ , మరలా ఆలయానికి రావడం సంతోషంగా ఉందని అన్నారు. స్వామివారి కృపా కటాక్షములతో ప్రజలందరూ బాగుండాలని అదేవిధంగా త్వరలో స్థానిక ప్రజల ఆకాంక్ష మేరకు ఆలయ అభివృద్ధితో పాటు ఆర్చి నిర్మాణానికి సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో విశాఖ నగర విశ్వబ్రాహ్మణ సంఘం , విశాఖ నగర స్వర్ణకార సంఘం, విశాఖ నగర విశ్వబ్రాహ్మణ ఫైవ్ మెన్ కమిటీ ,పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ , శ్రీ గాయత్రీ విశ్వకర్మ యువజన సేవా సంఘం సభ్యులు, స్థానిక కార్పొరేటర్ నరసింహ చారి దంపతులు, మాజీ కార్పొరేటర్ లు, టిడిపి ,బీజేపీ, జనసేన శ్రేణులు, భక్తులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మహిళ శవం లభ్యం



**మే 07 ( సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల్ కర్ణపల్లి శివారులో నేషనల్ 44 హైవే వద్ద గుర్తు తెలియని మహిళా శవం లభ్యం మహిళా శవాన్ని, దుండగులు, కాల్చివేసినారు అక్కడికి పోలీసులు చేరుకొని శవాన్ని, పరిశీలిస్తున్నారు,

# ఎన్టీఆర్ జన్మదినోత్సవాన్ని తెలుగు జాతి ఆత్మగౌరవం దినోత్సవం దినముగా నిర్వహించాలి

- భావితరాలకు ఎన్టీఆర్ ని ఒక స్ఫూర్తిగా చేయగలరని ముఖ్యమంత్రి చంద్రబాబు కు తెలుగు శక్తి విజ్ఞప్తి
- శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు కు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వినతి



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 07 :** సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అని నినదించి, అట్టడుగు, బడుగు బలహీన వర్గాల ప్రజలు సంక్షేమానికి అనేక పథకాలు అమలుచేసి, స్వచ్ఛమైన, సమర్థవంతమైన పాలనతో తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచం నలుమూలలా వ్యాప్తి చేసిన మహానుభావుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని మధ్యాహ్నం శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ను కలిసి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వినతి పత్రం సమర్పించారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవం దినోత్సవం పై చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ను ఈ సందర్భంగా రామ్ కోరారు. ఇప్పటికే గిడుగు వెంకట రామమూర్తి, పింగళి వెంకయ్య, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు, గౌతు లచ్చన్న తదితరులు కు ప్రభుత్వ కార్యక్రమంగా చేస్తున్నారని బి.వి.రామ్ తెలిపారు.శాసనసభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పందిస్తూ తప్పకుండా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో రామ్ మాట్లాడుతూ తెలుగువారిని మద్రాసీలుగానో, దక్షిణాదివారిగానో వ్యవహరిస్తూ, అప్పటి కేంద్ర పాలకులు ప్రజాభిప్రయానికి విరుద్ధంగా ఇస్టానుసారంగా వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన సందర్భంలో తెలుగు ప్రజలను చైతన్యపరిచి, తెలుగుదేశం పార్టీ స్థాపించి, కేవలం 9 నెలల వ్యవధిలోనే అఖండ విజయం సాధించి, తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసి, ప్రజారంజకమైన పాలన అందించి, ప్రజలు ముఖ్యమంత్రిగానే కాకుండా, భారతదేశ రాజకీయ యవనికపై ఏక పార్టీ పెత్తనానికి చెల్లుచీటు పాడి ప్రాంతీయ శక్తులతో సంకీర్ణ రాజకీయ వ్యవస్థకు నాంది పలికి నేషనల్ ఫ్రంట్ స్థాపనతో దేశ రాజకీయ దిశానిర్దేశాన్ని మార్చి, చరిత్రలో నిలిచిపోయిన మహానుభావుడు ఎన్టీఆర్ గారేనన్న విషయం సవినయంగా మనవి చేసుకుంటున్నాను. తెలుగ జాతికి, తెలుగు భాష, సంస్కృతులు అభివృద్ధికి పెద్దపీటవేస్తూ ప్రత్యేక తెలుగు విశ్వవిద్యాలయం, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాలు ఏర్పాటుతోబాటు, హైదరాబాద్ లోని ట్యాంక్బండ్ పై తెలుగు జాతికి గర్వకారణమైన ఎందరో మహానుభావుల విగ్రహాలు స్థాపన, హుస్సేన్ సాగర్ లో అతి పెద్ద బుద్ధుని విగ్రహం ఏర్పాటు చేసి, బుద్ధిపూర్ణిమ ప్రోజెక్టులతో పాటు తెలుగ గ్రామీణ క్రాంతిపథం వంటి అనేక సంక్షేమ పథకాలకు తెలుగు పేర్లు వాడకం, అధికార భాషగా తెలుగు వినియోగానికి అత్యంత ప్రాచుర్యాన్ని కల్పించడం, మండల వ్యవస్థను ప్రవేశపెట్టి, సామాన్యుని ముంగిటకు ప్రభుత్వ సేవలను తీసుకొచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని అన్నారు. అటువంటి మహా వ్యక్తి జన్మదినమైన మే 28వ తేదీ తెలుగు ప్రజలు అందరూ గుర్తించుకొనే విధముగా తెలుగుజాతి ఆత్మగౌరవం దినోత్సవం గా జరుపుకోవటం ద్వారా ఆ మహానుభావునికి నిజమైన నివాళిగా అని తెలియజేసుకుంటున్నాను. ప్రభుత్వ కార్యక్రమంగా ప్రకటించడం వలన ఆరోజు అన్ని ప్రభుత్వ శాఖలు, కార్యాలయాలలో ఉద్యోగులు అందరూ ఆ మహానుభావుని స్మరించుకుంటూ, ఒక వేడుకగా నిర్వహించుకొనే అవకాశం కలుగుతుంది. ఆయన జీవిత విశేషాలు, సామాన్య ప్రజల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి పాలనా పరమైన సంస్కరణలు, ప్రజలను ప్రభావితం చేసే వ్యక్తిగత క్రమశిక్షణా అలవాట్లతో పాటు, తెలుగు చలన చిత్ర రంగంలో జనరంజకమైన అనేక జానపద, పౌరాణిక, సాంఘిక చిత్రాలతో విశిష్టమైన పాత్రలు పోషించిన నటుడుగా, దర్శకుడుగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా, తెలుగు జాతి ఖ్యాతిని ఖండ, ఖండాంతరాలకు వ్యాపింపజేసిన గొప్ప వ్యక్తికి మహానివాళిగా భావించవచ్చు అని అన్నారు. ఎన్టీఆర్ మధుర స్మృతులు అందరూ గుర్తించుకొనే విధముగా వివిధ సాంస్కృతిక అంశాలతో సదస్సులు తదితర కార్యక్రమాల నిర్వహణకు వీలు కలుగుతుంది, ఎప్పుడూ పరిపాలన విధుల్లో తలమానుకలయ్యే అధికారులు, ఉద్యోగులు కూడా ఆ మహానుభావునికి నివాళి అర్పించే విధంగా అవకాశం కలుగుతుంది. అలాగే భావితరాలకు ఎన్టీఆర్ ని ఒక స్ఫూర్తిగా చేయగలరని ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నాను.ఈరోజు అన్ని రాజకీయ పార్టీలు ఎవరు కూడా అభ్యంతరం చెప్పరని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాను.శాసనసభ సభాపతి కలిసిన వారిలో ఎం.ఎస్.నాయుడు, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి, వి.పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో దొంగలతో జాగ్రత్త



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 07 :** వేసవి సెలవుల్లో దొంగలతో జాగ్రత్తగా ఉండాలని విశాఖ నగర పోలీసులు తెలియపరుస్తున్నారు విశాఖపట్నం పోలీసు కమిషనర్ శంకర్బత బాగ్చి ఐపీఎస్ ఆదేశాలనుసారం క్రైమ్ డిసిపి లతా మాధురి పర్యవేక్షణలో లతా మాధురి పర్యవేక్షణ లో వెస్ట్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోపాలపట్నం క్రైమ్ సబ్ ఇన్స్పెక్టర్ జి.తేజేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం సెలవు రోజుల్లో ప్రజలందరూ కూడా వాళ్ల యొక్క సొంత ఊరికి వెళ్లేటప్పుడు పక్కింటి వారికి తెలియపరిచి మరియు దగ్గరలో ఉన్న పోలీస్ వారికి తెలియపరచి నట్లయితే లాకెడ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ఎల్ హెచ్ ఎంఎస్ మరియు పాయింట్ బుక్ పెట్టినట్లయితే పోలీస్ వారియొక్క నిఘా ఉంటుందని మరియు ఎవరైతే ఈ వేసవిలో డాబాలపైన మరియు మేడలపైన గాలి కోసం నిద్ర కోసం వెళ్తారో వారి యొక్క ఇళ్లకు సరైన తాళం కప్పలు వేయవలసిందిగా మరియు అప్రమత్తంగా ఉండ వలసిందిగా గోపాలపట్నం క్రైమ్ పోలీస్ వారు తరపున సూచనలు తెలియ జేస్తున్నారు ఏమైనా అను మానితులు గాని మరియు మరి ఏమైనా సంఘటనలు గాని జరిగినట్లయితే వెంటనే గోపాలపట్నం క్రైమ్ పోలీస్ స్టేషన్ నందు గాని డైల్ 112 గాని 9440904330కి సంప్రదించవలసిందిగా కోరడమైనది.

# మహిళల రక్షణ కొరకు ప్రత్యేక చొరవ చూపాలి.....!

- పూజల లక్ష్మి.....
- పట్టణ సీఐని అభినందించిన దిశ ప్రొడక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), మే 07,** మహిళల రక్షణ కోసం ప్రత్యేక చొరవ చూపాలని యువతులను వేధిస్తున్న వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి కోరారు. బుధవారం భద్రాచలం పట్టణ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజుని ఆ సంఘం ఆధ్వర్యం లో కలిసి శాలువా కప్పి అభినందించి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూజల లక్ష్మీ మాట్లాడుతూ దక్షిణ భారతంలోనే దివ్య క్షేత్రంగా ఉన్న భద్రాచలంలో ఇటీవల కాలంలో అసాంఘిక కార్యక్రమాలు సైతం పెరుగుతున్నాయని అన్నారు. నాలుగు రాష్ట్రాలకు సరిహద్దు ప్రాంతంగా ఉండటం వల్ల చత్తీస్గడ్ ఒరిస్సా రాష్ట్రాల నుండి గంజాయి అక్రమంగా భద్రాచలం నుండి తరలి వెళు ్తందని అటువంటి గంజాయి మత్తు పదార్థాలకు యువత బానిసలు అవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. యువత మత్తు పానీయాలకు బానిసలు కాకుండా అవగాహన సదస్సు నిర్వహించాలని నిఘా పెంచాలని కోరారు.




అదేవిధంగా యువతుల కు చట్టాలపై అవగాహన కల్పిస్తూ సెమినార్లు నిర్వహించాలని సూచించారు. పట్టణ వ్యాప్తంగా శివారు కాలనీలలో నైటు నిఘాను పెంచి ప్రజలకు ధైర్యాన్ని కల్పించాలని ఈ సందర్భంగా సిఐ నాగరాజు ని పూజల లక్ష్మి కోరారు. దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణి ల ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా అనేక రూపాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఒంటరి మహిళలకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తున్నామని భవిష్యత్తు లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్రవంతి జిల్లా కమిటీ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి స్ఫూర్తితో కోవర్టులను ఏరి పారేస్తా

- నా చంద్రబాబు నాయుడు కోసం అవసరమైతే ప్రాణాలు అర్పిస్తా
- నా టార్గెట్ పల్లా మాత్రమే కాదు మిగిలిన చీడ పురుగులను ఏరి వేస్తా
- అల్లూరి సీతా రామరాజు 101వ వర్ధంతి సందర్భంగా తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 07 :** తెల్ల దొరల గుండెల్లో అగ్గిపిడుగు అల్లూరి సీతా రామరాజు స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీలో కోవర్టులను ఏరివేస్తానని .. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. అల్లూరి సీతా రామరాజు 101వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఉదయం ఆయన పార్క్ హొటల్ సమీపంలోని బీచ్ రోడ్ లో ఉన్న అల్లూరి సీతా రామరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు భారతమాత దాస్య శృంఖలాలను తెంచేందుకు బ్రిటిష్ వారితో పోరాటం చేశారన్నారు. తాను కూడా అల్లూరి సీతా రామరాజు స్ఫూర్తితోనే తెలుగుదేశం పార్టీని కాపాడుకుంటానన్నారు. ముఖ్యంగా నా.. నారా చంద్రబాబు నాయుడు కోసం అవసరమైతే ప్రాణాలను కూడా తృణప్రాయంగా అర్పిస్తానన్నారు. తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే విధంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు వైసీపీకి కోవర్టుగా మారిపోయారని మరోసారి ప్రస్తావించారు. తెలుగుదేశం పార్టీ రక్షణకు ఒక సైనికుడిలా పనిచేసి ద్రోహులను ఏరి వేస్తానని.. అల్లూరి సాక్షిగా తెలియజేస్తున్నాను అన్నారు. తన టార్గెట్ కేవలం పల్లా శ్రీనివాసరావు మాత్రమే కాదని.. పల్లా శ్రీనివాసరావు లాంటి అనేకమంది కన్న తల్లి లాంటి పార్టీని భ్రష్టు పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్న.. చీడ పురుగులను నిర్ధాక్షణంగా ఏరి పారేస్తానని రామ్ తెలిపారు.

భారత సైనికులకు తెలుగు శక్తి సెల్యూట్ కేవలం పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ మాత్రమే కాకుండా పాకిస్తాన్ లోపల 100 కిలోమీటర్ల వరకు వెళ్లి ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసిన భారత వాయు సేనకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. మన సైనికులకు ప్రతి ఒక్క భారతీయుడు తమ సంఘీభావాన్ని తెలపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పెహల్గాం దాడిలో 25 మంది అమాయకులను కాల్చి చంపిన తీవ్రవాదులకు భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో తగిన బుద్ధి చెబుతోందన్నారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు కొల్లి రత్నకుమారి, ఆర్.వి.వి.సత్యనారాయణ, కే.సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# వీకే వర్క్‌షాప్‌లో కార్మిక సమస్యలు పరిష్కరించాలి.

- ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జునరావు, వైస్ ప్రెసిడెంట్ కతెర్ల రాములు డిమాండ్.
- డీజీఎం శ్రీకాంత్‌కు మెమొరాండం అందచేసిన ఏఐటీయూసీ నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 07,**వీకే వర్క్‌షాప్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) శ్రీకాంత్‌కు మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జునరావు, వైస్ ప్రెసిడెంట్ కతెర్ల రాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ వర్క్ షాప్‌లోని కార్మికుల సమస్యలపై పిట్ కమిటీ ఆధ్వర్యంలో చర్చించిన పలు అంశాలను డీజీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా, తీవ్రమైన వేసవి దృష్ట్యా వర్క్‌షాప్‌లో సౌకర్యాలు మెరుగు పరిచే వరకు కార్మికులకు ప్రీ-షిఫ్ట్ ఇవ్వాలని, కూలర్లు, మజ్జిగ ప్యాకెట్లు, మంచి నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని డిమాండ్ చేశారు. వర్క్‌షాప్ లో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న స్థానిక కార్మికులతోనే టెండల్ టెండాల్ సూపర్వైజర్ ఖాళీలను భర్తీ చేయాలని, అదే పద్ధతిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న టెండల్ పోస్టులను భర్తీ చేసి స్థానిక కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ వేసవిలో వర్క్‌షాప్ నుండి సత్తుపల్లి వెళ్లే కార్మికుల కోసం ఏసీ సౌకర్యం ఉన్న వాహనాన్ని ఏర్పాటు చేయాలని, బైక్ స్టాండ్ సౌకర్యం కల్పించాలని, గుండె జబ్బులు , వివిధ ఆరోగ్య కారణాల వల్ల శాస్త్ర చికిత్సలు జరిగి సర్వీస్ దగ్గరపడి విధిలేని పరిస్థితుల్లో ఫిట్ ఫర్ సర్ఫెస్ గా మారి వయోభారంతో పనులు చేసుకుంటున్న సీనియర్ కార్మికుల మీద పని భారం తగ్గించాలని బరువు గల వస్తువులు ఎత్తడానికి ఫోర్క్ లిఫ్టర్ వాహనాలను సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి నెల సేఫ్టీ కమిటీ సమావేశాలు నిర్వహించాలని, క్యాంటీన్ సౌకర్యాన్ని క్యాంటీన్ కార్మికులకు, అప్రెంటిస్‌ల కు డీఎల్ఆర్ కార్మికులకు అందేలా చూడాలని కోరారు. కొత్త క్యాంటీన్‌ను నిర్మించి అక్కడి నుంచే జీఎం ఆఫీస్, ఆర్‌సీహెచ్‌పీ, ఎస్%డ%పీసీ తదితర విభాగాలకు ఆహారం సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. పైన తెలిపిన సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ నాయకులు డీజీఎంకు మెమొరాండం అందజేశారు. కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన డీజీఎం శ్రీకాంత్ తప్పకుండా వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జునరావు, వైస్ ప్రెసిడెంట్ కతెర్ల రాములు, పిట్ కార్యదర్శి మధు కృష్ణ, పిట్ కమిటీ సభ్యులు ఆది రాజేందర్, కరుణాకర్, గౌరీ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి.

- నీటి ఎద్దడి నివారణకు 8.92కోట్ల డిఎంఎఫ్టి నిధులు మంజూరు.
- తీరనున్న నియోజకవర్గ ప్రజల నీటి కష్టాలు.
- త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం : ఎమ్మెల్యే కూనంనేని.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 07,** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చేపెట్టాలనే లక్ష్యంతో స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఫలించింది. కూనంనేని ప్రతిపాదన మేరకు నియోజకవర్గంలో నీటి సమస్య పరిస్కారం కోసం డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ఫండ్ (డిఎంఎఫ్టి) ద్వారా రూ. 8.92 కోట్లు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తర్వలు జారీ అయ్యాయి. ఈ నిధులతో ట్యాంకులు, పంపు హౌజులు, సంపులు, నూతన పైపు లైన్లు, పైపులైన్ల మరమ్మత్తులు, బోర్లు ఏర్పాటు చేయనున్నారు. కోయగూడెం, సోలెంగుంపు, శేషయ్య గుంపు, ఉప్పరిగూడెం, నర్సింహసాగర్, నారంగ్ తండా, నిమ్మలగూడెం, సింగభూపాలెం, పెనుబల్లి, సాటివారిగూడెం, కరిగేట్టు, సరెకల్లు గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్య పరిస్కారంకోసం రూ. 2.92కోట్లు మంజూరుకాగా, చుంచుపల్లి మండలానికి రూ. 1.70కోట్లు, సుజాతనగర్ మండలానికి రూ. 1.40కోట్లు, లక్ష్మీదేవిపల్లి మండలానికి రూ. 1.53కోట్లు, పాల్వంచ మండలానికి రూ. 1.37కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో 71పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చూపేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు, డిఎంఎఫ్టి ద్వారా మంజూరైన రూ. 8.92కోట్ల విలువచేసే పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేస్తామని, కాలకతీతంగా ప్రజలకు నీటిని అందించడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్య పరిస్కారంకోసం కృషి జరుగుతోందని, ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేపట్టి ప్రజల నీటి కస్టాలు తీర్చాలని మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మంజూరైన రూ. 8.92 పనులు పూర్తయితే నియోజకవర్గంలో నీటి సమస్య ఉండదని కూనంనేని స్పష్టం చేశారు. నీటి సమస్య పరిస్కారంకోసం పెద్దమొత్తంలో నిధులు రాబట్టడం పట్ల కూనంనేని ప్రజల నుంచి హర్షం వ్యక్తం చేశారు.

# సింగరేణిలో అవినీతి దందాలపై ఉక్కుపాదం.

- అవినీతి, అక్రమార్కుల పై ధైర్యంగా సమాచారం ఇవ్వండి.
- ఎంతటి వారైనా ఉపేక్షించే సమస్యే లేదు.
- మోసగాళ్ల సమాచారాన్ని సింగరేణి విజిలెన్స్, ఏసీబీ కి అందించండి.
- సమాచారం ఇచ్చిన వారికి పూర్తి రక్షణ, వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.
- ఆధారాలతో అక్రమార్కులను పట్టించిన వారికి రూ.10 వేల పారితోషకం.
- సింగరేణి ఉద్యోగులకు యాజమాన్యం పిలుపు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 07,**శ్రమకు మారుపేరుగా నిలుస్తూ, దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని అరాచక శక్తులను ఇప్పటికే ఏరివేయడం జరిగిందని, ఇంకా ఇటువంటి అవినీతి దందాలు నడిపే వారికి సంబంధించిన, వెనక ఉండి నడిపిస్తున్న వారి సమాచారం తెలియజేస్తే వారిని కూడా ఉక్కుపాదంతో అణిచివేస్తామని సింగరేణి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించింది.

మెడికల్ బోర్డు ప్రక్రియ లో అన్ ఫిట్ చేయిస్తామని, బదిలీలు జరిపిస్తామని, కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని వైద్య పరీక్షల్లో ఫిట్ చేయిస్తామని, డిప్యూటేషన్లు, ఇంటర్నల్, ఎక్స్ టర్నల్ పరీక్షల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగిని మంగళవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యం లో సంస్థ ఈ ప్రకటన జారీ చేసింది.

అమాయకులైన కార్మికులను వంచిస్తున్న ఎవరినైనా సరే సంస్థ ఉపేక్షించబోదని, కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. అవినీతి చర్యలకు పాల్పడే వారిని, వారికి వెనుక ఉండి సహకారం అందించే వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని యాజమాన్యం హెచ్చరించింది. అవినీతికి బలైన బాధితులు, లేదా దీనిపై సమాచారం ఉన్న ఏ ఇతర కార్మికులైన మరియు ఇతరులైన సరే సింగరేణి విజిలెన్స్ శాఖకు తెలియజేయవచ్చని, ఫిర్యాదుదారుల పేర్లను గోప్యంగా ఉంచడమే కాక వారికి సంస్థ పూర్తి రక్షణ కల్పిస్తుందని యాజమాన్యం పేర్కొంది. అలాగే సింగరేణి సంస్థ లో వివిధ పనులు చేయిస్తామని పేరుతో మోసాలకు పాల్పడుతున్న వారి వివరాలు, ఆధారాలు ఇచ్చిన వారికి రూ. 10 వేల పారితోషకం కూడా ఇవ్వనున్నట్లు పునరుద్ఘాటించింది. అదే సమయంలో సింగరేణి కార్మికులు తప్పుడు వ్యక్తుల సోపతి పట్టి వక్రమార్గాల్లో పయనించి ఉద్యోగ జీవితాన్ని పాడుచేసుకోవద్దని, ప్రలోభ పెట్టే వారిని దగ్గరకు రానియొద్దని హితవు పలికింది.

ఏరియాల్లో, గనుల్లో, డిపార్ట్ మెంట్ ల్లో సింగరేణి ఉద్యోగులు లేదా అధికారులు, లేక బయట వ్యక్తులు ఎవరైనా సరే లంచాలు ఆశిస్తున్నట్లయితే వారి వివరాలను విజిలెన్స్ శాఖకు మరియు ఏసీబీకి అందించి పట్టించాలని యాజమాన్యం సూచించింది.

అవినీతిని, అక్రమాలను కూకటివేళ్ల తో పెకిలించడానికి, సదరు వ్యక్తులను కటకటాల వెనక్కి నెట్టడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని, సంస్థ పట్ల బాధ్యత గల కార్మికులు ఇందుకు సహకరించాలని, సమాచారం అందించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా సరే, ఏ హోదాలో ఉన్న వదిలిపెట్టేది లేదని యాజమాన్యం స్పష్టం చేసింది.

గతంలోనూ సింగరేణిలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఉద్యోగులపై విచారణ జరిపి డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తుచేసింది. చట్టప్రకారం పలువురిపై చర్యలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది. ఇక ముందు కూడా పారదర్శక సింగరేణి కోసం అక్రమార్కుల పై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసింది.

సింగరేణి సంస్థను అవినీతి రహిత కంపెనీగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. కొత్తగూడెం విజిలెన్స్ శాఖ వారి ఫోన్ నెంబర్ 9491144104 కు గాని విజిలెన్స్ శాఖ మెయిల్ ఐడి %జఅస్త్రఏంఎఎశ్రీఎఱఅవం.ఓశీఎ% కు సమాచారం ఇవ్వాలని సూచించింది.

# సమిష్టిగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి సాధ్యం.

- ఎర్ర జెండానే పేదవర్గాల అండ.
- కూనంనేని కృషితో బ్రిడ్జి, రోడ్ల నిర్మాణానికి రూ.6.32కోట్లు మంజూరు.
- పెనుబల్లి గ్రామ సిపిఐ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 07,**గ్రామీణ ప్రజలు రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని పెనుబల్లి గ్రామాన్ని సిపిఐ ప్రతినిధి బృందం బుధవారం సందర్శించి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు. ఎర్ర జెండానే పేదవర్గాలకు, గ్రామీణ ప్రజలకు అండగా ఉంటుందదని, సమస్యలను గుర్తించి వాటి పరిస్కారం కోసం కృషి చేస్తుందన్నారు. పెనుబల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధానమైన రహదారి సమస్యను గుర్తించిన స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పెనుబల్లి బ్రిడ్జి పునర్నిర్మాణానికి రూ. 6కోట్లు మంజూరు చేశారని, అదేవిధంగా గ్రామంలో రూ. 32 లక్షల వ్యయంతో అంతర్గత రహదారులు, డ్రైన్లు నిర్మించడం జరిగిందన్నారు. పెనుబల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయించి 150 మంది ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సమస్యలను గుర్తించి వాటి పరిస్కారంకోసం కృషి చేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టు కార్యకర్తలపై ఉందని గుర్తు చేశారు. సమావేశంలో నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, కిలారు ప్రసాద్, భవాని, ఇనుములా నర్సింహా రావు, బి భాస్కర్, బి కిరణ్, శరభ చారి, ఈ శ్రీను మురళి, పశయ్య, గాదె వెంకన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# అంకుర హాస్పిటల్ వైద్యుల ఘనత

- 30 రోజుల బాలునికి హై రిస్క్ సర్జరీ సక్సెస్
- మూడున్నర గంటలు శ్రమించి బ్రెయిన్ సర్జరీ
- బాలుని సర్జరీలో పాల్గొన్న ప్రముఖ న్యూరో సర్జన్ డా.వరుణ్ జొన్నలగడ్డ, డా. రాకేష్ బృందం
- అంకుర హాస్పిటల్‌కు జీవితాంతం రుణపడి ఉంటామన్న బాలుని తల్లిదండ్రులు










**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే 07:**పీడియాట్రిక్ వైద్య సేవల్లో అగ్రగామిగా కీర్తి గడించిన ఖమ్మం అంకుర హాస్పిటల్స్‌లో 30 రోజుల వయసున్న బాలునికి హై రిస్క్ బ్రెయిన్ సర్జరీ విజయవంతంగా పూర్తి చేసి ప్రాణం పోశారు. అసలే నెలల తక్కువగా పుట్టడం, మరో పక్క బ్రెయిన్‌లో నరాలు చిట్లిపోయి తీవ్రంగా రక్త స్రావం జరగడంతో సదరు బాలుడు పూర్తిగా అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. ఈ నేపథ్యంలో పలు ప్రయివేటు హాస్పిటల్స్‌కు తిప్పినా బాలునికి సరైన వైద్యం అందక పోవడంతో చివరికి అంకుర హాస్పిటల్స్‌లో ఉన్న అత్యాధునిక సాంకేతిక సర్జరీ పరికరాలతో బాలునికి బ్రెయిన్ సర్జరీని సక్సెస్ ఫుల్‌గా పూర్తిచేసిన డా.వరుణ్ జొన్నలగడ్డ, డా.శ్వేత, డా.అపర్ణ, డా.రాకేష్, డా.జాకీర్, వారి వైద్య బృందం ఈ మేరకు విజయవంతంగా పూర్తిచేసినట్టు బుధవారం ఖమ్మంలో మీడియాకు తెలిపారు. ఇందుకు సంబంధించి అంకుర హాస్పిటల్స్ వైద్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గానికి చెందిన దంపతులకు బాలుడు నెలల తక్కువగా పుట్టడంతో పాటు బ్రెయిన్‌లో నరాలు చిట్లిపోయిన మెదడు అంతా రక్త స్రావమై బాలుడు ఉలుకుపలుకూ లేకుండా అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. దీంతో బాలుని తల్లిదండ్రులు ఆందోళన చెంది ఖమ్మంలోని వివిధ హాస్పిటళ్లలో చూపించినా బ్రెయిన్‌లో రక్త స్రావం జరిగిందనీ, విజయవాడ లేదా హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించారు. దీంతో అంతదూరం వెళ్లలేని ఆ దంపతులు విజయవాడలోని ఒక ప్రముఖ పిల్లల వైద్యశాలకు తరలించారు. విజయవాడలోని వైద్య బృందం కూడా తమ వద్ద ఇంత పెద్ద రిస్క్ ఆపరేషన్ చేయలేమని చేతులెత్తేయడంతో హైదరాబాద్‌కు వెళ్లే స్తోమత లేక చివరికి ఖమ్మంలోని అంకుర హాస్పిటల్‌ను సంప్రదించారు. ప్రముఖ న్యూరో సర్జన్ డా.వరుణ్ జొన్నలగడ్డ ద్వారా బాలుని అంకుర హాస్పిటల్‌లో బ్రెయిన్ సర్జరీ చేసేందుకు ముందుకు రావడంతో బాలుని తల్లిదండ్రుల కోరిక మేరకు ఆపరేషన్‌కు సిద్ధం చేశారు. అనంతరం న్యూరో సర్జన్ డా.వరుణ్ జొన్నలగడ్డ నేతృత్వంలోని ఎనస్థీషియా వైద్యులు డా.ఎం. కోటేశ్వరరావు, డా.జ్యోత్స్న, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డా.అపర్ణ, డా.శ్వేత, ఓటీ స్టాఫ్, పలువురు వైద్య బృందం దాదాపు మూదున్నర గంటల పాటు శ్రమించి బాలుని బ్రెయిన్‌లో రక్త స్రావం జరిగిన సున్నితమైన ప్రదేశంలో విజయవంతంగా సర్జరీ పూర్తిచేశారు. అనంతరం బాలుని ఐసీయూకు తరలించి రెండు రోజుల పాటు వెంటలేటర్ సాయంతో వైద్యం అందించారు. అనంతరం బాలుని ఆరోగ్యం వేగంగా కోలుకోవడంతో వెంటిలేటర్ తొలగించి సాధారణ వార్డుకు తరలించారు. అనంతరం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉండటంతో పాటు పూర్తిగా కోలుకోవడంతో బుధవారం డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాలుని తల్లిదండ్రులు మాట్లాడుతూ..తమ బాబుకు ప్రాణదానం చేసిన అంకుర హాస్పిటల్స్‌ను జీవితాంతం గుర్తుంచుకుంటామని తెలిపారు. అరుద్కైన వైద్య సేవలకు కేరాఫ్‌గా ఉన్న అంకుర హాస్పిటల్స్ అన్నింటా వైద్య సేవల్లో ముందు వరుసలో ఉందన్నారు.వైద్య బృందం మాట్లాడుతూ.. అంకుర హాస్పిటల్స్‌లో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్ సాయంతో నిపుణుల్కైన వైద్యబృందం తమ నూపుణ్యాన్ని ప్రదర్శించి అత్యంత సీరియస్ కేసును సైతం విజయవంతంగా పూర్తిచేసినట్టు వారు తెలిపారు. మీడియా సమావేశంలో అంకుర హాస్పిటల్స్ ఖమ్మం ఎండీ డా.రాకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి 101వ వర్ధంతి వేడుకలు.

భద్రాచలం బీజేపి ఘన నివాళి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 07,**భద్రాచలం బీజేపి మండల కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా మాట్లాడుతూ "అల్లూరి సీతారామరాజు త్యాగాలు మనందరికీ మార్గదర్శకం. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.

అలాగే ఆయన మాట్లాడుతూ "అల్లూరి మన్యం ప్రాంత ప్రజలను చైతన్యపరచి, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించారు. తెల్లదొరల ముందు బాణాలు, అరిసెలు పనిచేయవని తెలుసుకొని, ఆయుధాల కోసం 1922 ఆగష్టు 22 నుండి 25 వరకు కృష్ణదేవిపట్నం, అడ్డతీగల, చింతపల్లి, రంపచోడవరం పోలీస్ స్టేషన్లపై దాడులు చేసి తుపాకులు సంపాదించారు. తుపాకులతో ఆయుధ సాధన చేసి ఉద్యమాన్ని ముందుకు నడిపారు. చివరికి బ్రిటిష్ వారు ఆయన్ని అమానుషంగా కాల్చి చంపినా, ఆయన త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ వంటి ప్రముఖులు కూడా ఆయన వీరత్వాన్ని అభినందించారు," అని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, సీనియర్ నాయకులు ములిశెట్ట రాంమోహన్ రావు,చెల్లిబోయిన వెంకన్న, ముత్యాల చంద్రశేఖర్ (చెందు),%శశశ% చక్రవర్తి, అల్లాడి సుబ్బారావు, సురేష్, సోషల్ మీడియా సత్యనారాయణ, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## దేశ స్వతంత్రం కోసం ,ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు.

- టిపిజిఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 07, అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా భద్రాచలం పట్నంలో అంబేద్కర్ సెంటర్లో ఉన్న మన్యం వీరులు అల్లూరి సీతారామరాజు,గాం గంటం దొర, గాం మల్లు దొర విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు దేశ స్వతంత్రం కోసం తెల్లదొరల ను తరిమి కొట్టిన మహా గొప్ప విప్లవకారుడు అని ఆయన స్ఫూర్తితో భవిష్యత్తు ఆదివాసి హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు, అదేవిధంగా అల్లూరి సీతారామరాజు తో పాటు గంటందొర, మల్లు దొర కూడా అల్లూరి సీతారామరాజు తోపాటు స్వతంత్ర ఉద్యమంలో అదేవిధంగా గిరిజన హక్కుల కోసం పోరాటం చేసిన విప్లవ వీరులని ఈ సందర్భంగా గుర్తు చేశారు రానున్న కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులు చట్టాలను కాలరాస్తున్నటు వంటి ఈ తరుణంలో ఆదివాసీలందరూ ఐకపోరాటం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం టౌన్ కార్యదర్శి కుంజా శ్రీను, నాయకులు చంద్ర భూపేందర్, కొర్స రవి, నవీన్ గణేష్, ప్రవీణ్ సుబ్బు జోగారావు ఇంకా తదితరులు పాల్గొన్నారు

## ఇంకుడు గుంతలతోనే నీటి సంరక్షణ.

-ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 07,మణుగూరు: వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాలు పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో దోహదపడతాయని ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల అభివృద్ధి కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఎంపీడీఓ శ్రీనివాసరావు గడ్డపార చేతపట్టి తన సిబ్బందితో కలిసి నీరు నిల్వలు ఉండే ప్రాంతంలో మూడు అడుగుల మేర ఇంకుడు గుంత తవ్వేందుకు కంకణం కట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో ఇంకుడు గుంతలు నిర్మాణం చేయాలని ప్రభుత్వం సంకల్పించిదన్నారు. ప్రధానంగా పల్లపు ప్రాంతం, బోరు బావి, చేతి పంపుల సమీపంలో ఇంకుడు గుంతల నిర్మాణం చేస్తే నీరు భూమిలోకి ఇంకి వేసవికాలంలో కూడా నీటి కొరత లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ ఇంకుడు గుంతలు నేల స్వభావాన్ని బట్టి, పరిసరాలను బట్టి, నీటి లభ్యతను బట్టీ గుంతల పరిమాణాన్ని నిర్ణయించుకోవాలని తెలియజేశారు.

## పార్టీ కోసం పనిచేయండి, పదవులు మీకే

- టీపీసీసీ పరిశీలకులు, రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జాతీయ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వరప్రసాద్



మే 07 ( సీ కే న్యూస్) చేగుంట : బుధవారం చేగుంట పట్టణ కేంద్రంలో సంస్థ గత ఎన్నికల సమావేశం నిర్వహించారు, కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలి కష్టపడిన వారికే ప్రాధాన్యత, పార్టీలో సంస్థాగత పదవులు వస్తాయని టీపీసీసీ పరిశీలకులు, రాష్ట్ర తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జాతీయ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వరప్రసాద్ అన్నారు. బుధవారం ఒక ప్రవేట్ ఫంక్షన్ హాల్లో చేగుంట, నర్సింగ్, ముఖ్య కార్యకర్తల కాంగ్రెస్ పార్టీ నిర్మాణ సంస్థాగత సన్నాహక సమావేశాలు చేపట్టారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ పదవులు ఆశించే వారు గ్రామ ,మండల, బ్లాకు, పట్టణ పదవుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని వారి విన్నతులు పార్టీ అధిష్టానానికి నివేదిస్తామన్నారు. పదవులు ఇచ్చేది పార్టీఅధిష్టానమేనన్నారు. పదవుల నియామకంలో పారదర్శకతోనే వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. పీసీసీ, ఏ ఐ సీ సీ సూచనల మేరకే పార్టీపదవులుప్రకటించబడతాయన్నారు. ఈ విషయాన్ని పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రహించాలన్నారు.ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ

మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని పదేళ్లపాటు పాలించిన కేసీఆర్ రాష్ట్రాన్ని 7.5 0 లక్షల కోట్లుఅప్పుల ఊబిలోకినెట్టివేశారని అన్నారు. కేసీ ఆర్ కు ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన సీనియర్లకే పార్టీ అధిష్టానం సంస్థాగత పదవులు ఇస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలి అన్నారు. ఈ సమావేశంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, చేగుంట నర్సింగ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల అధ్యక్షులు నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశం జోలికొస్తే సహించేది లేదు

- పహల్గాంలో సిందూరాన్ని కోల్పోయిన మహిళల కన్నీటి కెరటమే "ఆపరేషన్ సింధూర్"
- అవసరమైతే యుద్ధానికైనా సిద్ధమే
- బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి
- ఆపరేషన్ సిందూర్ విజయం పట్ల హర్షం
- పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటేశ్వరరావు నేతృత్వంలో పూజలు
- సైన్యానికి, మోడీకి ఆశీస్సుల కోసం సాయిబాబా గుడిలో యాగం
- జన గణన, కుల గణన అంశంపై అవగాహన సదస్సు




సికే న్యూస్ ప్రతినిధి,వైరా, మే 7 : పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో సిందూరాన్ని కోల్పోయిన ఆడపడుచుల కన్నీటి నుండి రాలిపడిన కెరటమే "ఆపరేషన్ సిందూర్" అని భారతీయ జనతా పార్టీ తమిళనాడు, కర్ణాటక సహ ఇన్‌చార్జ్, మాజీ శాసన మండలి సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రంలోని కామిశెట్టి ఫంక్షన్‌హాల్‌లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన కుల గణన, జనగణన అవగాహన సదస్సుకు పొంగులేటి సుధాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత వైరా పట్టణంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేశ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నరేంద్ర మోడీతో పాటు, దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం త్యాగం చేస్తూ ఆపరేషన్ సిందూర్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న సైనికులకు మనోధ్కైర్యంతో పాటు, ఆశీస్సులు అందించాలని ప్రత్యేకంగా యాగం చేసి పూజలు నిర్వహించారు. అనంతరం వైరా అయ్యప్ప ఆలయంలో దేశ రక్షణ కోసం దీవెనలు అందించాలని కోరుతూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కామిశెట్టి ఫంక్షన్‌హాల్‌లో పార్టీ నూతన మండల అధ్యక్షుడు మనుబోలు వెంకట క్రిష్ణ అధ్యక్షతన జరిగిన జనగణన, కుల గణన అవగాహన సదస్సులో ప్రసంగించారు. దేశ పౌరుల జోలికొస్తే ఎంతటి పోరాటానికైనా సిద్ధం అనేలా ప్రధాని నరేంద్ర మోడీ చర్యలు ఉన్నాయని, ముఖ్యంగా పహల్గాం దాడి జరిగిన వారంలోనే ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం నిర్వహించి, 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి దేశ సత్తా చాటారని మోడీ ప్రభుత్వంతో పాటు, భారత సైనికులను అభినందించారు. ముఖ్యంగా పహల్గాం దాడిలో హిందువులా ముస్లింలా అని గుర్తించి మరీ హత్యాకాండను కొనసాగించిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్ చెంపపెట్టులాంటిదని, అవసరమైతే ఈ విషయంలో యుద్ధానికి కూడా వెనకాడే ప్రసక్తే లేదనేది మోడీ సంకల్పంగా అభివర్ణించారు. పాకిస్తాన్‌తో పాటు ఆదేశానికి సహకరిస్తున్న చైనా, శ్రీలంక దేశాలు కూడా బుద్ధిగా ఉండాలని, లేనిపక్షంలో తీవ్ర మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ జనగణన, కులగణనలాంటి సంక్షేమ కార్యక్రమాలతో పాటు, ఆపరేషన్ సిందూర్‌లాంటి ప్రతీకార కార్యక్రమాలకు కూడా భారత్ వెనుకాడబోదనే సంకేతాలు ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన ప్రధాని నరేంద్ర మోడీతో పాటు, భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశ పౌరుల సంరక్షణ కోసం భారత రక్షణశాఖ చేస్తున్న కృషిని కొనియాడారు. మోడీని స్ఫూర్తిగా తీసుకొని బిజెపి శ్రేణులు ప్రణాళికాబద్ధంగా పార్టీ అభివృద్ధికి, దేశ సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలుత కామిశెట్టి కళ్యాణ మండపం వద్ద నరేంద్రమోడీ, భారత సైనికుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం దేశ రక్షణ కోసం.. సైనికుల సంక్షేమం కోసం కృషి చేస్తామని పార్టీ శ్రేణులతో పొంగులేటి సుధాకర్‌రెడ్డి ప్రమాణం చేయించారు. జిల్లా నుండి నూతనంగా నియమితులైన 10 మండలాల అధ్యక్షులను ఈ సందర్భంగా బిజెపి జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావులు శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మాంచారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత అభివృద్ధికి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడానికి సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సన్నె ఉదయ్ ప్రతాప్, నున్నా రవి కుమార్, మందడపు సుబ్బారావు, అల్లిక అంజయ్య, దొడ్డా అరుణ, మణి, పమ్మి అనిత, వీరవెల్లి రాజేష్, నల్లగట్టు ప్రవీణ్, రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 332వ ఆరాధన మహోత్సవం.

- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మే 07,శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332 వ ఆరాధన మహోత్సవాలను పాల్వంచలో ఘనంగా నిర్వహించారు.పాల్వంచ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ పరిధి విరాట్ నగర్ లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బుధవారం ఆరాధన మహోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం ప్రధాన పూజారి పెద్దోజు నాగా చారి, ఆరిందల యశ్వంత్ శర్మ ల ఆధ్వర్యంలో స్వామివారి మూల తంత్ర హోమ కార్యక్రమం, సజీవ సమాధి ఘట్టం, పల్లకి సేవ వంటి పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు. లివెయ్యి మంది భక్తులకు అన్నదానం.

ఈ సందర్భంగా సుమారు 1000 మంది భక్తులకు దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ జరిపారు. కొత్వాల,తాహసిల్దార్ వివేకులను సన్మానించిన దేవాలయ కమిటీ.

ఈ సందర్భంగా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో కొత్వాలను తహసిల్దార్ జి వివేక్ లను శాలువాతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన ధర్మకర్త కాపర్తి వెంకటాచారి, దేవాలయం అధ్యక్షులు నాంపల్లి వేణుగోపాల చారి, మోత్కూరి రవి, ఇంద్ర చారి, ప్రభాకరాచారి, తహసిల్దార్ జి వివేక్, ఆర్ ఐ రవీందర్ రెడ్డి, రూరల్ ఎస్సై సురేష్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ స్వాతి, డాక్టర్ బుచ్చయ్య, బసవ పాత్ర తిరుపతి, మొగులూరు సీతారామ చారి, అక్కినపల్లి వెంకటేశ్వర్లు, పులివండుగ మధు, సుంకర తిరుమలాచారి, కే సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ, మాలోత్ కోటి నాయక్, రవి నాయక్, రాఘవాచారి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో చిక్కిన ఇద్దరు జడ్పీ ఉద్యోగులు.

"ములుగు జిల్లాలో పలు శాఖలపై ఎసిబి దాడులు అవసరం.."

"జిల్లాలో ఏసీబీ దాడుల నుంచి జారుతున్న అవినీతి తిమింగలు.."

"అవినీతిని ప్రోత్సహిస్తున్న అధికారుల్లో ఏసీబీ ఇన్ ఫార్మల్ కూడా ఉన్నారా..?"

"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"ములుగు జడ్పీ సీఈఓ కార్యాలయం లో సహోద్యోగిగా పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ మెడికల్ లీవ్ సెటిల్‌మెంట్‌కూ లంచం డిమాండ్ చేసిన ఇద్దరు జడ్పీ ఉద్యోగులు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.

జడ్పీ సీఈఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న నేరళ్లపల్లి వెంకటేశ్వర్లు.. 2023-24లో అనారోగ్యంతో పలుమార్లు మెడికల్ లీవ్ పెట్టారు. గత జనవరి నుంచి రెగ్యులర్‌గా విధులకు హాజరవుతున్న వెంకటేశ్వర్లు.. తన మెడికల్ లీవ్స్ సెటిల్‌మెంట్ రికార్డును ట్రెజరీకి పంపాలని జడ్పీ సూపరింటెండెంట్ గాధగోని సుధాకర్, ఎస్టాబ్లిష్ మెంట్ సెక్షన్ జూనియర్ అసిస్టెంట్ సౌమ్యారెడ్డిలను కోరారు.

అందుకు రూ.60 వేలు ఇవ్వాలని సుధాకర్, సౌమ్యారెడ్డి డిమాండ్ చేశారు. తొలుత రూ.25 వేలు ఇచ్చి.. మిగతా సొమ్ము బిల్లులు క్రెడిట్ అయ్యాక ఇవ్వాలని ప్రతిపాదించారు. దీంతో వెంకటేశ్వర్లు..

ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచన మేరకు మంగళవారం సుధాకర్, సౌమ్యారెడ్డి అడిగిన రూ.25 వేల నగదు ఇవ్వడానికి ఆఫీసుకెళ్లాడు. సౌమ్యారెడ్డి సూచన మేరకు ఆ డబ్బును సుధాకర్‌కు ఇస్తుండగా.. సుధాకర్, సౌమ్యారెడ్డిలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు...



## ఆన్లైన్ బెట్టింగుల పేరుతో అత్యాశకు పోయి ఊబిలో చిక్కుకోవద్దు

- సులభంగా లోన్లు ఇస్తున్నారని ఆశపడి ఆన్లైన్ లోన్ యాప్ ల వలలో పడొద్దు.
- ఈజీ మనీకి అలవాటు పడి ఆన్లైన్ బెట్టింగ్, గేమింగ్, లోన్ యాప్ ల వలలో చిక్కుకొని యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.
- : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 07,సులభంగా డబ్బు వస్తుందని ఆన్లైన్ బెట్టింగులు, గేములు, పేకాట, స్టాక్ మార్కెట్ ట్రేడింగుల కు అలవాటు పడి సంపాదనంతా పోయి ఎంతోమంది అప్పుల పాలవుతున్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు.ఒకసారి కొంత మొత్తంలో డబ్బు రాగానే ఆన్లైన్ బెట్టింగ్, రమ్మి వంటి ఆటలు మంచి ఆదాయ మార్గమని యువత భావిస్తున్నారని అన్నారు. మొదట్లో కొద్దిపాటి లాభాలు రాగానే కూర్చున్న చోటే పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఎంతోమంది ఆన్లైన్ బెట్టింగులు, గేములకు బానిసలుగా మారారని తెలిపారు. యువత మాత్రమే కాకుండా రిటైర్ అయిన ఉద్యోగులు, పెద్దవాళ్లు కూడా ఆన్లైన్ జూదం,గేమ్స్ బారినపడి అప్పుల ఊబిలో కూరుకుపోయి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని తెలిపారు.ఆన్లైన్ గేములు ముందుగానే ప్రోగ్రామింగ్ చేసి ఉంటాయనే విషయాన్ని గ్రహించలేక అనేక మంది మోసపోయి తమ డబ్బులను పోగొట్టుకుంటున్నారని తెలిపారు.

**లోన్ యాప్ లతో అప్రమత్తంగా ఉండాలి**

మనకు అవసరం ఉన్నా,లేకున్నా నిమిషాల్లోనే అప్పులు ఇస్తామంటూ వస్తున్న ఆన్లైన్ లోన్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. సులువుగా తమ ఖాతాలోకి సొమ్ము వస్తుందని లోన్ యాప్ ల నుండి అప్పులు చేసి ఆన్లైన్ బెట్టింగుల్లో, జూదంలో పోగొట్టుకుంటున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుందని తెలిపారు.ఆన్లైన్ లోన్ యాప్ ల ద్వారా అప్పులు ఇచ్చే కంపెనీలు,అప్పు తీసుకున్న వారి వ్యక్తిగత వివరాలన్నీ సేకరించి వారి వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నాయని తద్వారా అమాయకులు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని అన్నారు.

కావున తల్లీదండ్రులు తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను నిత్యం గమనిస్తూ ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు.బెట్టింగ్ యాప్ లలో లాభాలు వస్తాయన్నది భ్రమ అని గ్రహించాలన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లు వాడితే చట్ట ప్రకారం శిక్ష తప్పదని,బాధితులపైనా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేసారు. ఎవరైనా ఆన్లైన్ ద్వారా గానీ,నేరుగా గానీ బెట్టింగులకు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.

## అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం వేడుకలు.

- గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి సమక్షంలో.
- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన కమిటీ సభ్యులు.
- పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 7.మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ద్వాదశ 12వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా జరుగుతున్న ఉత్సవాలలో బుధవారం మధ్యాహ్నం శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవము ఘనంగా నిర్వహించారు వేద పండితులు పోగులకొండ ఆదిత్య శర్మ మంత్రోచ్ఛారణల నడుమ అందంగా ముస్తాబు చేసిన కళ్యాణ మండపంలో అమ్మవారికి స్వామివారి చేత మాంగల్య ధారణ చేశారు కల్యాణోత్సవం తిలకించేందుకు గ్రామ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్ని ఏర్పాటు చేశారు కళ్యాణానికి ముందు ఆలయంలో నిత్యవహోనములు బలిహరణం సాయంత్రం స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఆలయం మాజీ చైర్మన్ నానామాల ఉప్పలయ్య వెంకటనారాయణ చారి యాదగిరి ఆలయ కమిటీ చైర్మన్ ధర్మకర్తలు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బునాదిగాని కాలువ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



సి కె న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు మే 7.బునాదిగాని కాలువ పనులను బుధవారం భవనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. మక్త అనంతరం ఎర్రగుంట వద్ద నుండి వలిగొండ మండలంలోని పహిల్వాన్ పురం గ్రామంలో గల బునాది గాని చెరువులోకి వచ్చే కాలువ పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేస్తామని ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్ నాయకులు బత్తిని సహదేవ్, జక్కజంగారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, బద్ధం సంజీవరెడ్డి, కాసుల వెంకటేశం, కొండూరు సాయి, దండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## నెమలికాల్వలో బస్ స్టాప్ దగ్గర ఎరువుల దుకాణం ప్రారంభం.

- రైతులకు అందుబాటులో ఉండే విధంగా హెూల్సేల్ రేటు కూ లభించును.
- వంగాల వాసు సేటు పాల్గొని ప్రారంభించినారు.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 7.

యాదాద్రి భువనగిరి జిల్లా మండల పరిధిలోని నెమలి కాల్వ గ్రామంలో నాగర్జున జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ద్వారా ప్రోపరేటర్ అంబోజు అంజయ్య ఏర్పాటు చేసిన ఎరువుల దుకాణం ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా పారిశ్రామికవేత వంగాల వాసుదేవ్ గౌడ్ పాల్గొని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుపక్కల పది గ్రామాల రైతులకు ఎరువుల దుకాణం అందుబాటులో ఉంటుందని అన్నారు రైతుల అవసరాలకు అనుగుణంగా అన్ని రకాల విత్తనాలను ఎరువులను మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మద్దెల సందీప్ గౌడ్ బిక్షపతి గౌడ్ రమేష్ రేగు శీను శ్రీనివాస్ బిజెపి నాయకులు గోలనుకొండ అశోక్ కాశీనాథ్ ఎర్ర సోమిరెడ్డి చుట్టుపక్క గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలను కాపాడుకొనే బాధ్యత మాది:మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి.



పెబ్బేరు మున్సిపాలిటీ మే /7 (సి కే న్యూస్)...పెబ్బేరు మండలం కొత్తసుగూర్ గ్రామం లో ఇటివల కరెంటు షాక్ కి గురై ముంత సునీత చనిపోవడం జరిగింది.తన భర్త ముంత రాజు ఆయన భార్య క్రియాశీలకంగా బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేస్తూ , పార్టీ సభ్యత్వం ఉన్నందున మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చొరవతో 2,00,000 ప్రమాద బీమా చెక్కును వారి ఇంటికి వెళ్లి , కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు మాట్లాడుతూ నాయకులకు, కార్యకర్తలకు ఆపద వస్తే అరనిముషములో వాలిపోతాను అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గ స్పష్టం చేశారు.కార్యకర్తల సంక్షేమం కోసం కె.సి.ఆర్ జీవిత భీమ కల్పించారని, గతములో రైతు భీమా ద్వారా మరణించిన రైతు కుటుంబాలకు 5రోజులలో 5లక్షల రూపాయలు అందించిన ఘనత,కళ్యాణ లక్ష్మితో పేదింటి ఆడపిల్లలకు అందించిన ఘనత కె.సి.ఆర్ కిట్టు ద్వారా బాలింతలకు 13000వేల రూపాయలు అందించిన ఘనత ఈ దేశ చరిత్రలో కె.సి.ఆర్ అని కొనియాడారు.

అన్నింటికంటే పేద కార్యకర్తలకు ప్రమాదం జరిగి చనిపోతే 2లక్షల భీమా ఇచ్చి కె.సి.ఆర్ అదుకున్నారని అన్నారు. నియోజకవర్గంలో నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు 24గంటలు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మండల అధ్యక్షులు వనం రాములు, దిలీప్ రెడ్డి, ముఖ్య నాయకులు కర్రే స్వామి, పెద్దింటి వెంకటేష్ రాజశేఖర్, సాయి, ఎల్లారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, చిట్యాల రాము ,మజీద్ ,జూదం వెంకటేష్ , హర్షవర్ధన్ రెడ్డి, సత్య రెడ్డి ,నాగరాజు, కొండల్ వీరస్వామి, రాంబాబు, జయన్న ,హనుమన్న, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా లో పర్యటించిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్. కిరణ్ రాజుకుమార్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 07,సింగరేణి కాలరీస్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్. కిరణ్ రాజుకుమార్ బుధవారం తమ అధికారిక పర్యటన లో భాగంగా మణుగూరు ఏరియా సంబందిత అధికారులతో ఏరియా లో పర్యటించారు. మణుగూరు ఏరియా కు చీఫ్ మెడికల్ అధికారి గా భాధ్యతలు స్వీకరించిన తరువాత మణుగూరు ఏరియా కు మొదటి సారిగా విచ్చేసిన సంధర్భాన్ని పురస్కరించుకొని చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీ ఆర్. కిరణ్ రాజుకుమార్ ని జనరల్ మేనేజర్ ఛాంబర్ లో ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్ చేతుల మీదుగా అభినందనా పూర్వక ఆత్మీయ సత్కారం చేయటం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్, ఏజి ఎం(సివిల్) డి. వెంకటేశ్వర్లు, డివై. సిఎంఓ సిహెచ్. మేరీ కుమారి , డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్, డాక్టర్ శ్రీ శేషగిరి, పర్యావరణ అధికారి జే శ్రీనివాస్, ఎస్ఈ శ్రీ శ్రీనివాస్, డివై.పిఎం పిబి అవినాష్, డివై.ఎఫ్ఎం పి. రమేశ్, ఎస్టేట్స్ అధికారి జి. బాబుల్ రాజు , ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...

- "రాష్ట్రం అప్పుల్లో ఉన్న ప్రజల అవసరాలు ఆపేదే లేదు.."
- "కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరతాయి అదేర్య పడవద్దు."
- "ప్రజా పాలన అనే పదానికి న్యాయం చేస్తాం."



"ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్"తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి %d% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ గౌరవ డిసిసి అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు..మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి సూచనల మేరకు.

ములుగు జిల్లా మంగపేట మండలం లోని కోమటిపల్లి గ్రామ%శీ% లో అనారోగ్య రీత్యా హాస్పిటల్ లో ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు....లబ్ధిదారుల వివరాలు...

1) కయితీ శరణ్య

29,000 వేల రూపాయలు..2) ఘనపురం లత

24,000 వేల రూపాయలు...

లబ్ధిదారులకు చెక్కులను అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో...

జిల్లా కార్యదర్శి మసిరెడ్డి వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య, గ్రామ అధ్యక్షులు సర్థన నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బూర్గుల సతీష్,గుండగని నారాయణ, గోడిశాల యాకుబ్,పురంసోమనా నర్సయ్య,కొత్త సాయిలు తదితరులు పాల్గొన్నారు..

## పట్టణ సమస్యలు పరిష్కరించాలి..

- సుభాష్ నగర్ శివారు కరకట్ట పూర్తి చేయాలి..
- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి...
- మంత్రి పొంగిలేటికి సిపిఎం వినతి...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మే 07, భద్రాచలం పట్టణంలో అపరిస్కృతముగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని, సుభాష్ నగర్ కాలనీ శివారు పొడిగింపు కరకట్టను వెంటనే పూర్తి చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం భద్రాచలం పట్టణం కమిటీ ఆధ్వర్యంలో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ గోదావరి వరద ముంపు నుండి రక్షణ కోసం సుభాష్ కాలనీ శివారు ప్రాంతంలో పొడిగిస్తున్న కరకట్టను మే నెల చివరి నాటికి పూర్తి చేయాలని అన్నారు.. గత నెల రోజులుగా సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని అన్ని వార్డులలో ఇంటింటి సర్వే నిర్వహించిందని సొంత ఇల్లు లేని ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని అర్హులైన పేదలందరికీ రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక గందరగోళంగా జరుగుతోందని అనేకమంది అనర్హులకు ఇండ్లు మంజూరు కావడంతో నిజమైన అర్హులైన ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. పట్టణంలోని శివారు కాలనీలలో విద్యుత్తు స్తంభాలు లేక చీకటిలో మగ్గుతున్న పరిస్థితి నెలకొని ఉందని తక్షణమే కొత్తగా స్తంభాలు వేయాలని అన్నారు.. అవసరమైన ప్రాంతంలో డ్రైన్లు, సిసి రోడ్లు నిర్మించాలని అన్నారు. వినతి పత్రం అందించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు సత్తిబాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు..

# పాకిస్తాన్ ను నామరూపాలు లేకుండా చేయాలి!

- వారంలోనే మట్టుపెట్టే సత్తా భారత్ కి ఉంది
- ప్రధాన మోఢీ నిర్ణయం ప్రశంసనీయం
- ఉగ్రవాది స్థావరాల ధ్వంసం పై వాసుపల్లి హర్షం..
- టపాసులు కాల్చిన దక్షిణ వైసీపీ శ్రేణులు

సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 07 : పాకిస్తాన్ ను నామరూపాలు లేకుండా చేయగలిగే సత్తా భారత్ కి ఉందనీ మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త, ఎయిర్ ఫోర్స్ రిటైర్డ్ ఆఫీసర్ వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. భారత సైన్యం పాకిస్తాన్ భూభాగంలోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ఆశీలమెట్ట దక్షిణ వైసిపి కార్యాలయంలో వాసుపల్లి, ఆయన బృందం టపాసులు కాల్చి జై భారత్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ భారత దేశ గౌరవాన్ని , సార్వభౌమత్వాన్ని ప్రపంచ పటముపై మరోసారి నిలిపిందన్నారు. భారత్ దాడి చేస్తే పాకిస్తాన్ కేవలం వారం రోజుల్లో గా మూడు ముక్కలైపోతుందన్నారు. ఇప్పటికే నీరు ఆపివేయడంతో ఆహారం కొరత పాకిస్తాన్ అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఆర్థికంగా దిగజారిపోతున్నప్పటికీ శాంతి కోరుకునే భారతదేశంపై ఉగ్రవాదులతో రెచ్చగొట్టిస్తున్న పాకిస్తాన్ పై యుద్ధం జరగాల్సిందేనని ఒక భారతీయుడిగా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ గా మాట్లాడుతున్నానని వాసుపల్లి తెలిపారు. పాకిస్తాన్ టెర్రరిస్టులను పికిలించడం మాత్రమే కాదని, ఆ దేశాన్ని పూర్తిగా విచ్ఛిన్నం చేయాలని అన్నారు. పహేల్గాం దాడికి భారతదేశం సాహసోపేతంగా తగిన ప్రతీకారం తీర్చుకుందనీ, మన ప్రధాని నరేంద్ర మోడీ కి అన్ని పార్టీల నుండి పూర్తి మద్దతు ఉందన్నారు. మన దేశ సరిహద్దుల్లో ఉన్న ఎస్ యు 400, మిస్సైల్, విరాట్ వంటి శక్తివంతమైన ఆయుధ బలగాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. కనీసం ఫ్యూల్ కూడా సరిపోలేని పాకిస్తాన్.. భారత్ ను ఎదుర్కోలేక దొంగ దెబ్బ తీయాలని చూస్తుంది అన్నారు. 1971లో పాకిస్తాన్ భారత్ యుద్ధంలో రెండు సబ్మెరైన్లు మట్టుపెట్టామన్నారు.

అంతకుమించి పది రెట్లు శక్తివంతంగా తయారైన భారత్ అత్యంత టెక్నాలజీ తో కూడిన యుద్ధ విమానాలు, నౌకలు, రాఫెల్స్, ఇంకా సైన్య, బలం ఉందన్నారు. పాకిస్తాన్ మరొకసారి భారత పై కన్నెత్తి చూడకుండా చేయాలని వాసుపల్లి అన్నారు. బోర్డర్లో ఎస్ యు 400 కి భయపడి పాకిస్తాన్లో ఫ్రంట్ వార్ లో ఉండాల్సిన యుద్ధ సామాగ్రి ఎయిర్పోర్టులో నిలుపుకోవలసిన దుస్థితి అక్కడ ఉందన్నారు. భారతదేశ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ చీఫ్స్ అద్భుతమైన నైపుణ్యత కనబరిచే వారన్నారు. మన మెరుపు దాడికి పాకిస్తాన్ చీఫ్ మేకపోతు గాంబైర్యం ప్రదర్శిస్తున్నాడని ఎద్దేవా చేశారు. భారతీయులు ధైర్యంగా ఉన్న పరిస్థితిని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. న్యూక్లియర్ బాంబు ఉందని భయపడే ప్రసక్తి లేదన్నారు. రష్యన్ , ఉక్రెయిన్ యుద్ధంలో మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ రష్యన్ దగ్గర ఉన్న న్యూక్లియర్ బాంబులు వాడకపోవడం తెలుసుకోవాలన్నారు. అది జరిగే పని కాదని, భారత్ అన్ని రకాలుగా పాకిస్తాన్ పై పోరాడేందుకు సిద్ధంగా ఉందని వాసుపల్లి తెలిపారు. ఇప్పటికే పాకిస్తాన్ పై డేగ కన్ను వేసిందని, పాకిస్తాన్ నడిబొడ్డున ఉన్న కరాచీ ఇస్లామాబాద్ హైదరాబాదులను క్షణాల్లో నాశనం చేసే 27 జట్స్ విరాట్ యుద్ధనౌక పై సిద్ధంగా ఉన్నాయన్నారు. 180 కిలోమీటర్లు రేంజ్ కలిగిన రేడర్స్ కూడా కనిపెట్టలేని రాఫిల్స్ భారత్ లో ఉన్నాయన్నారు. బోర్డర్ ప్రాంతాలైన శ్రీనగర్, అవంతి పూర్ వంటి ప్రదేశాల్లో ఇండియన్ ఎయిర్ఫోర్స్ ఆఫీసర్ గా పని చేశానని, గతంలో కంటే ఇప్పుడు ఇండియన్ ఆర్మీ పవర్ చాలా శక్తివంతంగా మారిందన్నారు. పాకిస్తాన్ ఇండియా యుద్ధం ఏం జరగబోతుందో అని ప్రపంచవ్యాప్తంగా గమనిస్తున్నారని వెల్లడించారు. కాశ్మీరును తిరిగి పూర్తిగా ఆధీనంలో తీసుకునే విధంగా, పాకిస్తాన్ దేశం పూర్తిగా విచ్ఛిన్నం అవబోతుందని వెల్లడించారు. పాకిస్తాన్లో 80% సబ్ మెరైన్లు కనీసం సర్వీస్ లో కూడా లేని పరిస్థితుల్లో ఉన్నాయన్నారు. వారైతే ఇంగ్లాండ్ పారిపోయే పాకిస్తాన్ ఎంపీలు, ఇప్పటికే ఆసుపత్రికి చేరిన ప్రధాని, ఇండియా మెరుపు దాడికి అక్కడి చీఫ్ తో పాటు పాకిస్తాన్ సైన్యం కూడా గజ గజలాడిపోతున్నాయని వెల్లడించారు. దేశ రక్షణలో ప్రధాన నరేంద్ర మోడీ చేపడుతున్న కట్టుదిట్టమైన నిర్ణయాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ వైసీపీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వైసిపి నాయకులు మహిళా నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...

- తహశీల్దార్లు పున్నంచందర్, రాంబాబు లు.
- భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
- బోనకల్ మండలం జానకిపురం, రామాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహశీల్దార్లు.



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/బోనకల్, మే-7:** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు ఏ. పున్నం చందర్, ఆర్. రాంబాబు లు అన్నారు. మంగళవారం బోనకల్ మండలం జానకిపురం, రామాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చున్నారు.

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు

హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా జానకిపురం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 100, రామాపురం గ్రామ రెవెన్యూ సదస్సులో 45 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఆర్ఐలు నవీన్, మైథిలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యతరగతి ప్రజల కోసం బడ్జెట్ అపార్ట్మెంట్స్ నిర్మించనున్న విఎంఆర్డిఎ



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మే 07 :** విశాఖనగర పరిసర ప్రాంత మధ్య తరగతి ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు విశాఖ నగర పరిధిలో తాము బడ్జెట్ హౌసింగ్ అపార్ట్మెంట్లను నిర్మించ తల పెట్టామని విఎంఆర్డిఎ ఛైర్మన్ మానం ప్రణవ గోపాల్, కమీషనర్ కె.ఎస్. విశ్వనాథన్ బుధవారం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో తెలిపారు. నగర పరిధిలో సొంత ఇంటి కల నెరవేర్చు కోవడం కోసం మధ్య తరగతి ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని తాము నగర పరిధిలో అపార్ట్మెంట్ల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నా మన్నారు. దీనికి సంబంధించి తమ వినియోగ దారుల ఆసక్తి, వారి ప్రథామ్యాలు, అవసరాలను తెలుసు కునేందుకు సమగ్ర సర్వేను నిర్వహించ దలిచా మన్నారు. ఈ విధంగా వారి నుంచి సేకరించిన సూచనలు, సలహాలను సమగ్రంగా పరిశీలించి వాటికి అనుగుణంగా తాము అవసరమైన ప్రణాళికలు వేసుకుంటా మన్నారు. దీని కోసం ఒక నియమితమైన క్యూఆర్ కోడ్ తో కూడిన ప్రకటన బోర్డులను నగరంలో జన రద్దీ గల ప్రాంతాల్లో ప్రదర్శిస్తా మన్నారు. దీన్ని తమ వినియోగ దారులు స్కాన్ చేస్తే వారికి ఒక సర్వే అప్లికేషన్ వస్తుందని, దాన్ని వారు తమ అభిప్రాయాల మేరకు నింపి అప్ లోడ్ చెయ్యాలన్నారు. వాటి ఆధారంగా తాము, తమ సిబ్బంది ఒక అవగాహనకు వచ్చి ఎం ఐ జి బడ్జెట్ హౌసింగ్ అపార్ట్మెంట్స్ నిర్మాణానికి మంచి ప్రణాళికలు వేసుకుంటా మన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు వినియోగించు కోవాలన్నారు.

# విద్యార్థుల సంఖ్య పెంచేలా పకడ్బందీగా బడి బాట నిర్వహించాలి...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- జిల్లా కలెక్టరేట్ లో పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ ప్రభుత్వ పాఠశాలలపై సమీక్షించిన అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -07:** విద్యార్థుల సంఖ్య పెంచేలా పకడ్బందీగా బడి బాట నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.

బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ లోని ప్రభుత్వ పాఠశాలలపై సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఉపాధ్యాయులను మండలంలో ఎప్పటికప్పుడు అడ్జస్ట్ చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

పాఠశాలల్లో చేపట్టవలసిన పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టాలని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని హెడ్ మాస్టర్ లకు సూచించారు.

బడి బాట కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో ఎంత మంది పిల్లలు ఉన్నారు, ఏ పాఠశాలలో చదువుతున్నారు, మన పాఠశాలలకు వచ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ పాఠశాలల్లో సాధించిన విజయాలు, సౌకర్యాలపై విస్తృతంగా ప్రచారం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని అన్నారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాలలకు మహిళా సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు కుట్టి పాఠశాలలకు వస్తాయని, వీటి నాణ్యతను ముందుగా పరిశీలించాలని అన్నారు. ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేయాలని, ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మే 15 నాటికి విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ అప్ డేట్ చేయాలని, ఈ ప్రక్రియ ను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా సమస్యలు, అదనపు తరగతి గదులు అవసరాలు ఉన్న పాఠశాల వివరాల ప్రతిపాదనలు అందించాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, సిఎంఓ వై. రాజశేఖర్, ఏఎంఓ కే. రవి కుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్ రామకృష్ణ, ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హై స్కూల్ హెడ్మాస్టర్లు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, ఎంపీడీలు, ఏ.పి.ఎం లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతంగా రఘునాథపాలెం మండలం తీర్చిదిద్దుతాం....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- మంచి రోడ్లు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం
- కుటుంబంలో ఒకరు బాగా చదువుకుంటే పేదరికం దూరం
- లాభసాటి పంటలు ఆయిల్ పామ్ సాగు చేసి రైతులు బాగుపడాలి
- రఘునాథపాలెం మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మే -07:** ఆదర్శవంతంగా రఘునాథ పాలెం మండలం తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండల కేంద్రంలో పర్యటించి 30 లక్షలతో చేపట్టిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భవనం మౌళిక సదుపాయ, కాంపౌండ్ గోడ నిర్మాణ పనులకు, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి. ఎస్. నిధులు రెండు కోట్ల 33 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. నిధులు ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో రఘునాథపాలెం రైస్ మిల్ నుండి ఖమ్మం ఇల్లందు రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు ఒక కోటి 10 లక్షలతో ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, రోడ్లపై నీరు రాకుండా చూసుకోవడం, రోడ్లపై ఆక్రమణలు జరగకుండా చూడాలని అన్నారు. ప్రజలు ఒప్పుకుంటే మెయిన్ రోడ్ విస్తరణకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

మంచి రోడ్లు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, నాగపూర్ నుంచి అమరావతికు జాతీయ రహదారి వస్తుందని, భూములు కోల్పోయే రైతులకు ముందు 15 లక్షలు ఎకరానికి ఇస్తామని చెబితే, తాను కొట్లాడి 35 లక్షలు ఇప్పించానని మంత్రి అన్నారు. ఖమ్మం నగరానికి చుట్టు రింగ్ రోడ్డు వస్తుందని అన్నారు.

భూములు కోల్పోయిన రైతులకు దేశంలో ఎక్కడా ఎకరానికి 35 లక్షలు ఇచ్చిన దాఖలాలు లేవని, కేంద్ర ప్రభుత్వంతో తాను కొట్లాడి ఇప్పించానని, ఇదే జాతీయ రహదారికి ఆంధ్రప్రదేశ్ లో భూసేకరణ పరిహారం క్రింద 13 లక్షలు మాత్రమే వచ్చాయని తెలిపారు. రఘునాథపాలెం లోనే 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం, వైద్య కళాశాల నిర్మిస్తున్నామని అన్నారు.

విద్యతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తూ యంగ్ ఇండియా విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రఘునాథ పాలెంలో స్టేడియం, ప్రపంచంలో 130 దేశాలలో విద్యాసంస్థలు నడిపే స్వామి నారాయణ సంస్థను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా గిరిజనులకు ఉచితంగా విద్య అందుతుందని అన్నారు.

కుటుంబంలో ఒకరు బాగా చదువుకుంటే పేదరికం దూరం అవుతుందని అన్నారు. మండలంలోని 36 చెరువులకు సమృద్ధిగా జూలై వరకు నీరు విడుదల అవుతుందని, అవసరమైన పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని అన్నారు.

నీటి సమస్య ఇకపై ఉండదని రైతులు లాభసాటి పంటల ఆయిల్ పామ్ సాగు చేయాలని, అంతర్ పంటలు సాగు ద్వారా ఆదాయం లభిస్తుందని, ప్రతి ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ కల్పించి డ్రిప్ సౌకర్యం మొక్కలు అందిస్తామని అన్నారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, పేదలకు సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.

బుగ్గ వాగు దగ్గర కాలువ పనులు ఆలస్యం అవుతున్నాయని లిఫ్ట్ పనులు చేపట్టామని, త్వరలో కాలువ పనులు కూడా పూర్తి చేస్తామని అన్నారు. వర్షాలు ఉన్నప్పుడు గ్రావిటీ ద్వారా, లేని పక్షంలో లిఫ్ట్ ద్వారా ప్రజలకు తప్పనిసరిగా నీరు అందిస్తామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలను వినియోగించుకుంటూ సమాజంలో మనం నిలబడాలని, ప్రతిదానికి ప్రభుత్వం సహాయం చేయాలంటే కుదరదని, మనం కట్టే పన్నులు మాత్రమే మనకు వస్తున్నాయని మంత్రి తెలిపారు.

అనంతరం మత్స్యకార మహిళా సహకార సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేసారు.

అంతకుముందు మంత్రి, వైద్య కళాశాల నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి శంకుస్థాపన పనుల ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బాలాపేట-బల్లేపల్లి వద్ద జరుగుతున్న కాల్వ పనులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సీఐటీయూ పిలుపు



**ఉక్కునగరం సికె న్యూస్ ప్రతినిధి** విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాలని రాష్ట్ర సీఐటీయూ ప్రధాన కార్యదర్శి సీహెచ్ నర్సింగరావు ప్రజలకు పిలుపునిచ్చారు.

నేడు ఉక్కునగరంలోని స్టీల్ సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గాలి జనార్దన్ రెడ్డి అక్రమంగా ఇనుప ఖనిజాన్ని తవ్వి విదేశాలకు ఎగుమతి చేసిన కేసులో సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం 7 సంవత్సరాల జైలు శిక్ష విధించిందని గుర్తు చేశారు. ఈ తీర్పు 16 సంవత్సరాల తర్వాత వెలువడిందని ఆయన అన్నారు. 2000 సంవత్సరం నుండి 2008 వరకు గాలి జనార్దన్ రెడ్డి అనంతపురం జిల్లా (బళ్ళారి) నుండి 884 కోట్ల రూపాయల విలువైన ఇనుప ఖనిజాన్ని విదేశాలకు ఎగుమతి చేశారని కోర్టు నిర్ధారించిందని తెలిపారు. అప్పటి బీజేపీ ప్రభుత్వం అండతోనే ఇది జరిగిందని ఆయన ఆరోపించారు. బీజేపీ గాలి జనార్దన్ రెడ్డి నుండి అనేక కోట్ల రూపాయల అవినీతి సొమ్మును దోచుకుని దేశ సంపదను గాలికి తాకట్టు పెట్టిందని ఆయన విమర్శించారు. దక్షిణ భారతదేశంలో ఇనుప ఖనిజం ఉన్న ఏకైక ప్రాంతం బళ్ళారి అని, దానిని గాలికి కట్టబెట్టి విదేశాలకు ఎగుమతి చేయడం వల్లనే దక్షిణ భారతదేశంలో మరో స్టీల్ ప్లాంట్ రాకపోవడానికి ప్రధాన కారణం ఇనుప ఖనిజం కొరతే అని ఆయన స్పష్టం చేశారు.

నాణ్యమైన ఇనుప ఖనిజం గనులు ఉన్న భైల్ దిలా (ఛత్తీస్‌గఢ్)కు విశాఖ స్టీల్ ప్లాంట్ అతి దగ్గరలో ఉందని నర్సింగరావు తెలిపారు. సముద్రతీరంతో పాటు ఇదే విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ఒక ముఖ్య కారణమని ఆయన పేర్కొన్నారు. అయితే, విశాఖ స్టీల్ ప్లాంట్ గత 35 సంవత్సరాలుగా నాణ్యమైన స్టీల్ ఉత్పత్తి చేస్తున్నప్పటికీ, నేటికీ సొంత గనులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. స్టీల్ ప్లాంట్ లేకపోయినా గాలి జనార్దన్ రెడ్డికి, పోస్కోతో సహా అనేక ప్రైవేట్ కంపెనీలకు సొంత గనులు కేటాయించడం దేశద్రోహమని ఆయన దుయ్యబట్టారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఇప్పటికైనా సొంత గనులు సమకూర్చవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, దాని కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" అనే నినాదంతో ఆనాడు ఉద్భవించిన విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాలని ఆయన ప్రజలను కోరారు.

ఈ విలేకరుల సమావేశంలో జిల్లా సీఐటీయూ అధ్యక్షులు కె.ఎం. శ్రీనివాస్, స్టీల్ సీఐటీయూ ప్రధాన కార్యదర్శి యు. రామస్వామి పాల్గొన్నారు.